# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త
సోమవారం 11, మార్చి 2024 | 16 పేజీలు




## అన్ని రంగాల్లో మధిర నియోజకవర్గం అభివృద్ధి

రూ.4,318.70 లక్షల వ్యయంతో 44.10 కి.మీ మేర రహదారుల నిర్మాణం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

16వ పేజీలో...



# నేడు భద్రగిరికి.. సీఎం రేవంత్

- పుణ్యక్షేత్రంలో 4 గంటల పర్యటన
- రాముడిని దర్శించుకోనున్న సీఎం
- ఇందిరమ్మ ఇండ్లు పథకంకు శ్రీకారం
- సాగునీటి, టెంపుల్ అభివృద్ధిపై సమీక్ష
- ఐదేండ్లలో 20లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడతాం
- రాష్ట్రష మంత్రి పొంగులేటి వెల్లడి
- సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన పొంగులేటి
- భద్రాద్రి భవితవ్యంపైనే సర్వత్రా దృష్టి
- పొంగులేటి పర్యటనలో పాల్గొన్న తెల్లం

**ప్రభాతవార్త, భద్రాచలం :** భద్రాచలం పుణ్యక్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర సీఎం నేడు నాలుగు గంటల పాటు పర్యటించనున్నారు. తొలుత శ్రీసీతారామచంద్రస్వామి వారిని సీఎం దర్శించుకుంటారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకంను లాంఛనంగా ప్రారంభిస్తారు. సాగునీటి, రామాలయం టెంపుల్ అభివృద్ధిపై సీఎం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. భద్రాద్రి పర్యటన అనంతరం సీఎం మణుగూరు బహిరంగ సభలో పాల్గొంటారు. ఇదిలా ఉండగా సీఎం పర్యటన నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూశాఖ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం భద్రాచలం చేరుకుని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ ఐదేండ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడతామని వెల్లడించారు. ఈ అద్భుతమైన పథకాన్ని భద్రాచలం పుణ్యక్షేత్రంలో రాష్ట్ర సీఎం చేతులమీదుగా ప్రారంభించుకోవడం అందరి అదృష్టమన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో భద్రాచలంలో హై అలెర్ట్ నెలకొంది. పోలీసు శాఖ భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది.



2లో..

## ప్రజా దీవెన సభకు..
# ఏర్పాట్లు పూర్తి

### సభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 : నేడు మణుగూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారు. మణుగూరులోని ప్రభుత్వ ఐటీఐ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ప్రజాదీవెన బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. అన్ని శాఖల సమన్వయంతో

2వ పేజీలో...



## బీజేపీ గూటికి చేరిన మాజీ ఎమ్మెల్యే జలగం

కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బడా నాయకులు, ముఖ్య నేతలు పార్టీలు మారడం ప్రస్తుతం కామన్‌గా మారింది. ఈ నేపద్యంలోనే తన రాజకీయ భవిష్యత్తు కోసం గత శాసనసభ ఎన్నికల్లో



2వ పేజీలో...

# సీఎం బ్రేక్‌పాస్ట్‌కు బ్రేక్...?



2లో..

అశ్వారావుపేట టౌన్ ,మార్చి 10 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేసేందుకు పాఠశాల విద్య అనేక విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. అందులో అత్యంత ముఖ్యంగా నిరుపేద విద్యార్థుల ఆర్థిక పరిస్తితితులను దృష్టిలో ఉంచుకొని డ్రాప్ అవుట్స్ సంఖ్యలను

- ఆరునెలల్లో అబాసుపాలైన పథకం
- చేతులెత్తేస్తున్న నిర్వాహకులు
- పథకం అమలుపై నీలినీడలు

## కడుపు నిండా తినండి - కంటి నిండా నిద్రపోండి

రాష్ట్ర వ్యవసాయ,సహకార మార్కెటింగ్, చేనేత,జౌళి శాఖల మంత్రి తుమ్మల 2లో...




# నేడు భద్రగిరికి సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి..)

### –పుణ్యక్షేత్రంలో 4 గంటల పర్యటన

భద్రాచలం పట్టణంలో ఆదివారం రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన అధికారికంగా ఖరారైంది. సీఎం మధ్యాహ్నం 12 గంటలకు సారపాక హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి నేరుగా 12.10 నిమిషాలకు భద్రాచలం రామాలయంకు చేరుకుని రాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 12.10 నిమిషాల నుండి 12.50 వరకు రామాలయంలో గడుపుతారు. తదుపరి 12.50కు రామాలయం నుంచి బయలుదేరి 1 గంటలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణంకు చేరుకుని అక్కడ ఇందిరమ్మ ఇండ్లు పథకానికి ప్రారంభోత్సవం చేస్తారు. రెండు గంటల వరకు ఈ ప్రోగ్రాంలో పాల్గొని తదుపరి భోజన విరామ అనంతరం 2.45 నుండి 3.30 వరకు ఏఎంసీ గ్రౌండ్‌లోనే ఇరిగేషన్, టెంపుల్ డెవెలప్‌మెంట్‌పై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. ఈ మీటింగ్ అనంతరం మణుగూరులో నిర్వహించే పబ్లిక్ మీటింగ్‌కు సీఎం బయలుదేరి వెళ్తారు.

### –ఐదేండ్లలో 20లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడతాం

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం భద్రాచలంలో పర్యటించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో సీఎం కార్యక్రమ ఏర్పాట్లను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. తదుపరి పాత్రికేయ సమావేశంలో పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియా, రాహుల్, ఖర్గే, ప్రియాంకలు అభయహస్తం కింద ఆరు హామీలు ఇవ్వగా వాటి అమలు దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇప్పటికే నాలుగు హామీలు ప్రజల గుమ్మం ముందుకు చేర్చడం జరిగిందని ఐదవ హామీ ఇందిరమ్మ ఇండ్లు పథకం భద్రాచలంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా సోమవారం ప్రారంభించుకోవడం జరుగుతుందని వెల్లడించారు. భద్రాద్రి రాముని సన్నిధిలో ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభించడం సంతోషకరమన్నారు. సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ హాయాంలో భారతదేశంలో అత్యధిక ఇండ్లు పేదలకు కట్టించడం జరిగిందని మంత్రి గుర్తుచేశారు. గత గడిచిన పదేండ్లలో ఉన్న ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పిందే తప్ప ఎటువంటి అభివృద్ధి చేసిన పాపాన పోలేదని విమర్శించారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు పేదలకు అందని ద్రాక్షలాగానే మిగిలాయని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు బొమ్మలు చూపి లబ్ధిదారులను మోసం చేశారే తప్ప వారికి న్యాయం చేసింది ఏమీ లేదని వెల్లడించారు. ఈ ఐదేండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల ఇండ్లు కట్టిస్తామని మంత్రి పేర్కొన్నారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్న వారికి తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు. రెండవ విడతలో ఇండ్ల స్థలం లేనివారికి కూడా స్థలం కేటాయించి ఇండ్లు కట్టించి ఇస్తామని వెల్లడించారు. గిరిజన, దళితులకు ఈ పథకం ద్వారా రూ.6లక్షలు వెచ్చిస్తామని, గిరిజనేతరులకు రూ.5లక్షలు వెచ్చిస్తామని వెల్లడించారు. ఈ పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తామని తెలిపారు. ఈ పర్యటనలో పొంగులేటితో పాటు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, భద్రాచలం మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్య, మాజీ ఎంపీ పోరిక బలరాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా జడ్పీచైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ ఏ.శరత్, జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల, ఎస్పీ పరితోష్ పంకజ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### –భద్రాద్రి భవితవ్యంపైనే సర్వత్రా దృష్టి

తెలంగాణ సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి భద్రాచలం పర్యటిస్తున్న నేపథ్యంలో అందరి దృష్టి భద్రాద్రి భవితవ్యంపైనే ఉంది. ఇచ్చిన మాట ప్రకారం రేవంత్‌రెడ్డి భద్రాచలం అభివృద్ధిపై దృష్టి సారిస్తారని పలువురు భావిస్తున్నారు. ప్రధానంగా భద్రాచలం దివ్యక్షేత్రాన్ని అన్ని హంగులతో అభివృద్ధి పరచాలని, వరద ముంపు నుంచి భద్రాచలం ప్రాంతాన్ని కాపాడడానికి కరకట్టలు ఎత్తు పెంచడంతో పాటు కరకట్టలను పొడిగించాలని, రామాలయంకు పాలకమండలి ఏర్పాటు చేయాలని, భద్రాచలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరపాలని, ఆంధ్రలో కలిసిన ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంకు తీసుకురావాలని, భద్రాచలంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, పర్ణశాలను మండలంగా ఏర్పాటు చేయాలని, ములుగులో కలిసిన వెంకటాపురం, వాజేడు మండలాలను తిరిగి భద్రాచలం నియోజకవర్గంలో కలపాలని, భద్రాచలంను జిల్లా కేంద్రం చేయాలని, మూడు రాష్ట్రాల కూడలిగా ఉన్న భద్రాచలంను హెల్త్‌హబ్‌గా ప్రకటించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### –అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

ఉభయ ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూంలు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక పాత్రికేయులు జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళగా త్వరలోనే ఈ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న జర్నలిస్టులకు కూడా ఇండ్ల స్థలాలు దక్కేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

### –పొంగులేటి పర్యటనలో పాల్గొన్న తెల్లం

భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో పాల్గొనడం గమనార్హం. సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఆదివారం పొంగులేటి భద్రాచలం రాగా .. డా.తెల్లం కూడా ఆయన వెంట పాల్గొన్నారు. ప్రెస్‌మీట్‌లో కూడా తెల్లం పాల్గొనడం అందరిని ఆశ్చర్య పరిచింది.

త్వరలో కాంగ్రెస్‌లో తెల్లం చేరుతారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అందుకు ఊతం ఇచ్చే విధంగా డా.తెల్లం పొంగులేటితో పాటు పాల్గొనడం విశేషం. మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కూడా పొంగులేటితో పర్యటనలో పాల్గొన్నారు.

# ప్రజాదీవెన సభకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా యంత్రాగం ఏర్పాట్లును పూర్తి చేసేందుకు నిరంతరం శ్రమించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగిచబోయే సభావేధిక ఏర్పాట్లకు సభాస్థలి వద్ద పనులు పూర్తయ్యాయి. సభకు హాజరయ్యే ప్రజలు, అభిమానుల కోసం ప్రత్యేకంగా అధికారులు గ్యాలరీలు ఏర్పాటు చేశారు. సభకు వచ్చే వీఐపీల కోసం ప్రత్యేకంగా వాహన పార్కింగ్ తదితర అంశాలపై పోలీస్ శాఖ సూచనల మేరకు భద్రతా ఏర్పాట్లు నిర్వహించారు. ప్రజాదీవెన విజయవంతం కావాలనే లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు సభాస్థలి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ప్రత్యేకంగా సభ ప్రాంగణంతోపాటు రెండు హెలిప్యాడ్‌లు, పార్కింగ్ స్థలాల్లో ఏర్పాట్లు పూర్తి చేసి అంతా సిద్ధం చేశారు. బహిరంగ సభ స్థలి వద్ద వేదికను సిద్ధం చేశారు. సభ స్థలి వద్దకు చేరుకునే స్థలాలను చదునుచేసి బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ఆదివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మణుగూరులో పర్యటించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన సభ ఏర్పాట్లను పరిశీలించి స్థానికంగా ఏర్పాట్లలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని పినపాక నియోజకవర్గంలో తొలి సభ కావడంతో హస్తం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించనున్నారు. ప్రజాదీవెన సభకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ప్రజాదీవెన సభకు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి, డీసీసీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య వీరితో కాటిబోయిన నాగేశ్వరరావు, చందా సంతోష్‌కుమార్, బట్టా విజయ్‌గాంధీ, పొలెబోయిన శ్రీవాణి, పీరినాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, గణేష్‌రెడ్డి, కేవీ రావు, పుచ్చకాయల శంకర్, వి.కృష్ణంరాజు, తిరుమలేష్, తరుణ్‌రెడ్డి, బల్లెం సురేష్, నిట్టా జీవరత్నం, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## సీఎం సభకు పటిష్ట భద్రత

### -మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన సభకు భద్రత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన సభకు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనలో భాగంగా ప్రజాదీవెన సభలో ఎలాంటి అంవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా సభ ప్రాంగణంతోపాటు రెండు హెలిప్యాడ్‌లు, వాహన పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అడిషనల్ ఎస్పీతోపాటు డిఎస్పీలు ఆరుగురు, సీఐలు 21మంది, ఎస్సైలు 32 మంది, 500 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## బీజేపీ గూటికి మాజీ ఎమ్మెల్యే జలగం

(మొదటి పేజీ తరువాయి..)

ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచి కొత్తగూడెంలో గట్టిపోటీ ఇచ్చిన దివంగత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు కమలం పార్టీలో చేరారు. ఆదివారం ఢిల్లీలో బీజేపీ నేత తరుణ్ చుగ్ సమక్షంలో కమలం పార్టీలో చేరగా ఆయనకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాల ప్రకారం పనిచేస్తానని, మోడీ నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని జలగం అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి మోడీ గెలుపొంది ప్రధాని కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సిఎం బ్రేక్‌పాస్ట్‌కు బ్రేక్...?

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యపై దృష్టి సారిస్తారని ముఖ్యంగా నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23 లక్షల మంది విద్యార్థులకు 400కోట్ల అంచనా వ్యయాన్ని ప్రకటించింది.కానీ ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 1528 మంది విద్యార్థులకు అక్టోబర్, నవంబర్ నెలలకు సంబంధించిన 4లక్షల చిల్లర బకాయిలను ఇప్పటి వరకు చెల్లించలేక పోయిందంటే ఈ పథకం నిర్వహణ పరిస్థితి ఇట్టే చెప్పనక్కర్లేదు. ఇప్పటికే నెలల తరబడి బిల్లులు బకాయిలు ఉంటూ ఈ పథకాన్ని కొనసాగించేందుకు ఎవరూ ముందుకు రాకపోయేసరికి పైలట్ ప్రాజెక్టుగా నియోజకవర్గానికి కొన్ని పాఠశాలల చొప్పున ఎంపిక చేశారు. ఆవిధంగా ఎంపిక చేయబడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న 5 నియోజకవర్గాలలోని 23 మండలాల పరిధిలో 22 ప్రాథమిక పాఠశాలలు, ఒక ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ పథకం నత్తనడక నడుస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 1528 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారని ప్రభుత్వ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.ఈ పథకం నిర్వహణ కోసం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు నెలకు 2000 రూపాయల వేతనం చెల్లిస్తారు. కానీ ఈ పథకం ప్రారంభం నుండి ఆకలి కేకల భాదలు ఒక వైపు, అప్పుల బాధలు మరొక వైపు అన్న చందంగా నిర్వాహకుల పరిస్తితి అధ్వాన్నంగా మారింది. ఈ జిల్లాకు సంబంధించి అక్టోబర్ ,నవంబర్ నెలలకు చెందిన నిర్వాహణ ఖర్చు 3లక్షల28 వేల,871 రూపాయి అదే విదంగా నిర్వాహకుల వేతనాలు 1లక్షా 68 వేల రూపాయలు వెరసి 4లక్షల96 వేల 871 రూపాయల నిధులను జనవరి నెలలో విడుదల చేస్తూ రాష్ట్ర మరియు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. వాటిని సంబంధిత డిడిఓలు సమీప ట్రెజరీలలో సమర్పించినప్పటికీ నేటికీ ఆ నిధులు నిర్వాహకుల ఖాతాలలో మాత్రం జమ కాకపోవడాన్ని బట్టి చూస్తే ఈ పథకం నిర్వహణ పై అధికారుల చిత్తశుద్ది ఎంత ఉందో చెప్పనక్కర్లేదు. 400 కోట్ల రూపాయల అంచనా ప్రకటించిన ప్రభుత్వం ఒక్క భద్రాద్రి జిల్లాలోని 4 లక్షల చిల్లర బకాయిలను చెల్లించలేక పోయిందంటే ఇది ఎవరిని ప్రశ్నించాల్సిన ప్రశ్న ?.ఇదిలా ఉండగా మధ్యాహ్న భోజన పథకం తో పాటు ప్రత్యేక మెనూను ప్రకటిస్తూ ఆరంభ శూరత్వంగా, అట్టాహాసంగా కరపత్రాలకే కోట్లు వెచ్చించిన యంత్రాంగం ఈ బకాయిలు ఎందుకు చెల్లించలేక పోయిందో నిర్వాహకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తాజా గా డిశంబర్ ,జనవరి నెలలకు సంబంధించి రాష్ట్రం నుండి జిల్లాలకు నిధులు మంజూరు ఐనప్పటికీ డిడివోల ఖాతాల్లోకి ఇటీవల విడుదల చేసిన నిధులు జమకాకపోవడాన్ని గమనిస్తే అ పథకం పై తప్పనిసరిగా నీలినీడలు కమ్ముకున్నాయని అనుమానం వ్యక్తం చేయకతప్పదు.ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హోదా పేరుతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం ఇలా నీరుగారిపోతుంటే ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్యమా...? లేక ప్రస్తుత ప్రభుత్వ పర్యవేక్షణ లోపమా..?అర్థం కాని దుస్తితి. ఈ డోలామయంలో పథకం కొనసాగించడమా...? లేక నిలిపివేయడమా..? అనే సందిగ్ధంలో నిర్వాహకులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ పాలనా యంత్రాంగం, అధికారిక వ్యవస్థ దీనిపై స్పందించి ప్రస్తుతం ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, అదే విధంగా పథకం అమలుపై పునరాలోచించి తక్షణమై నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కడుపు నిండా తినండి - కంటి నిండా నిద్రపోండి

### బూడిదంపాడులో నాలుగు వరుసల రహదారి శంకుస్థాపన సభలో మంత్రి తుమ్మల

**రఘునాధపాలెం, మార్చి10,ప్రభాతవార్త**

కడుపు నిండా తినండి,కంటి నిండా నిద్రపోండి,దోపిడి లేదు దొంగతనాలు లేవు, ఆరాచకం లేదు ఉన్నదంతా అభివృద్దే ద్యేయం నాటి ఖమ్మం నియోజకవర్గంలో జరిగిన ఆహంకారం ఆవేశం బెదిరింపులు దొంగతనాలు స్వస్తి పలికి ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్న ప్రజలందరికి రుణపడి ఉంటాను.పోలీస్ కేసులు లేవు,అవినీతి లేదు,అనవసర జోక్యం ఉండదని రాష్ట్ర వ్యవసాయ,సహకార మార్కెటింగ్, చేనేత,జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.రఘునాధపాలెం మండలం



బూడిదంపాడులో ఖమ్మం నుండి ఇల్లందు వైపు వెళ్లే మార్గంలో నాలుగు వరుసల రహదారికి నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ తుమ్మల అంటే అభివృద్ధికి చిరునామా అని ఏ పని కావాలన్నా తన క్యాంపు కార్యాలయాన్ని తట్టాలని అర్ధరాత్రి, అపరాత్రి అయినా ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. నాటి పంచాయితీరాజ్ శాఖ మంత్రి కుందూరు జానారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో ఖమ్మం అర్బన్ మండలంలో విభజించి రఘునాధపాలాన్ని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయడం వల్ల గ్రామాల్లో రహదారులు మంచినీటి సదుపాయాన్ని అప్పట్లోనే పూర్తి చేయించానని స్పష్టం చేశారు.మండల కేంద్రం స్వరూపం పూర్తిగా మారిపోయిందని గిరిజన ఏకైక మండలం రఘునాధపాలెంలో అన్ని సదుపాయాలు ఉండాలనే లక్ష్యంతో నియోజకవర్గ సరిహద్దు బూడిదంపాడు వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి రూ.38.50కోట్లు మంజూరు చేయించానని తన చీరకాల వాంక్ష ఎట్టకేలకు నేరవేరుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గిరిజనులు సాంప్రదాయ రీతిలో స్వాగతించి మంత్రికి తలపాగా చుట్టి వేదిక మీదకు తోడ్కొని వెళ్లారు.సభకు గ్రామ సీనియర్ నాయకులు చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతిశాఖ అధ్యక్షులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిసి వల్లబునేని సత్యవతి,ఎంపిపి భూక్య గౌరి,జెడ్పిటిసి మాలోత్ ప్రియాంక, నాయకులు ఎర్రగొర్ల హన్మంతరావు, కళ్యాణం నర్సయ్య,మందా గోపి, అంగడాల నరిసింహారావు,మందా నాగేశ్వరరావు,తుమ్మలపల్లి నాగేశ్వరరావు,అబ్దుల్ సత్తార్,జాకీర్,బబ్లూ,రాకేష్,ఎంపిడివో రవికుమార్,తహశీల్దార్ లూథర్ విల్సన్ మానుకొండ రాధాకిషోర్, గోళ్ల రామకృష్ణ,కేలోతు సురేష్,నామా ప్రశాంత్ వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## మన ఊరు - మన వాడ సేవా సమితి సభ్యులకు సన్మానం

*సత్తుపల్లి(పెనుబల్లి,) మార్చి 10, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పండుగ సందర్భంగా లంకపల్లి గ్రామం నుండి నీలాద్రి వెళ్ళే భక్తులకు 10 సంవత్సరాల నుండి ఉచిత మంచినీటి సరఫరా కార్యక్రమం నిర్వహిస్తున్న మన ఊరు మన వాడ సేవా సమితి సభ్యులకు ఆదివారం లంకపల్లి గ్రామంలోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో, ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు గొల్లమందల ముత్తారావు మాదిగ ఆధ్వర్యంలో గోళ్ళ అనిల్, వేముల సీతారాములు, నవ మురళి, కంచర్ల గోపిరాజు, కోమటి తిరుమలరావు, మిద్దే ప్రసాద్, నక్కా సందీప్, ఉల్లిబోయిన సునీల్, కొనకాల వెంకటేశ్వరరావు తదితర సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జాతీయ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు మాదిగ, బీసీ సంఘం నేత బోగి



నరసింహారావు, లంకపల్లి ఎంఆర్‌పిఎస్ నాయకులు అంబోజు నాగేశ్వరరావు మాదిగ, తగరం వీరబాబు మాదిగ, జన్నీ మారేష్ మాదిగ, గాడకొట్టి కృష్ణ మాదిగ, కంచర్ల వెంకటేశ్వరరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తీర్థయాత్రలకు క్రైస్తవ దీక్షాపరులు

*కల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త*

కల్లూరు ఆర్‌సిఎం లిటిల్ ఫ్లవర్ చర్చి మత గురువులు సురేష్ జోష్ల ఆధ్వర్యంలో ఉపవాస దీక్షాపరులు 150 మంది ప్రత్యేక వాహనాలలో 10 పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు కల్లూరు నుండి బయలుదేరి వెళ్ళారు. క్రైస్తవ ఉపవాస దీక్షల సందర్భంగా పలు రాష్ట్రాలలోని పుదుచ్చేరి, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి తదితర చర్చిలలో ప్రత్యేక ఉపవాస ప్రార్థనలలో పాల్గొనేందుకు వెళ్ళారు. ఆదివారం నుండి మరో వారం రోజులు పాటు ఆయా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని మరియతల్లి, క్రీస్తు



భగవంతుని యొక్క ఆశీర్వాదాలను పొంది, వారం రోజుల్లో పుణ్యక్షేత్రాలను దర్శించి, రానున్నట్లు మత గురువులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో దీక్షాపరులు, ఉపదేశకులు, సంఘస్తులు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్ల నిధులు మంజూరు చేస్తా

### రాష్ట్రంలో నిరుపేదలకు సొంతింటి కల నెరవేస్తున్నాం

### విలేకర్ల సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి

*చింతకాని, మార్చి 10, ప్రభాతవార్త*

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి మహిళ అభివృద్ధి చెందాలని, ఆ లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండలపరిధిలోని పొద్దుటూరు గ్రామ రైతు వేదికలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇల్లు లేకుండా ఏ కుటుంబం ఉండరాదనేది ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి



3500 చొప్పున మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వవనున్నట్లు తెలిపారు. ప్రతి లబ్దిదారునికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం పదేండ్లుగా రాష్ట్రంలోని ప్రజలు ఎదురు చూసి అలసి పోయారని తెలిపారు. ఇది చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలోని అర్హులందరిని గుర్తించి లబ్ధి చేకూరుస్తామన్నారు. ఈనెల 11న సిఎం రేవంత్ రెడ్డి భద్రాచలంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అంతేకాకుండా డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాలని సంకల్పంతో ఈనెల 12న హైదరాబాద్‌లో పెరేడ్ గ్రౌండ్‌లో లక్షలాది మంది మహిళలతో భారీ సభ నిర్వహించి వడ్డీ లేని రుణాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలు చిన్న చిన్న వ్యాపారాలకు పరిమితం కాకుండా వారు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర విభజన నాటికి మనది ధనిక రాష్ట్రమని కాని గత పాలకులు ఇందిరా క్రాంతి పథాన్ని అటకెక్కించారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, చింతకాని ఎంపిపి కోపూరి పూర్ణయ్య, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు జావిద్, ఖమ్మం ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, కూరపాటి కిశోర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగం వృథా కాదు

*చింతకాని, మార్చి 10, ప్రభాతవార్త*

అమరుల త్యాగం వృథా కాదని సిపిఐ జిల్లా కారనయవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాగిలికొండ గ్రామంలో అమరవజీవి పంది నారాయణ 36వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలను కమ్యూనిస్టుల పాలనలో వచ్చిందన్నారు. భూమి లేని నిరుపేదలకు నారాయణ భూమిని, ఇల్లు, వాకిలిని పంచారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితంగా అనేక సంక్షేమ పథకాలు సాధించుకోవడం జరిగిందన్నారు. సాధించుకున్న హక్కులను కేంద్రంలోని మోడి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కార్పొరేటర్లకు కొమ్ము కాస్తుందని అన్నారు. దేశంలో వామపక్ష ప్రజాతంత్ర



శక్తులు బలపడాలని, అదే మనం నారాయణకు ఇచ్చే నివాళ్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, ఆ పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లి ఖార్జున్, చాట్ల రమేష్, షేక్ చిన్న జాను, దమ్మలపాటి శ్రీను, మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, పంది శేఖర్, పంది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పండితాపురం పశువుల సంత వేలం

*కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం పశువుల సంత వేలంను సోమవారం ఉదయం 11గంటలకు సంత భవనంలో నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ జి.రవీందర్, కార్యదర్శి గుగులోత్ నెహ్రూ ఆదివారం తెలిపారు.ప్రతి బుధవారం నిర్వహించే సంతను 2024 ఏప్రిల్ 1నుండి 2025 మార్చి 31వరకు నిర్వహించే నిమిత్తం వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేవలం స్థానిక గిరిజనులు మాత్రమే వేలం పాటలో పాల్గొనేందుకు అర్హులు అని తెలిపారు.పాటదారులు పంచాయితీకి ఎటువంటి బకాయి ఉండరాదన్నారు .పీసా చట్టానికి అనుగుణంగా వేలం ప్రక్రియను కొనసాగించడం జరుగుతుందన్నారు.పూర్తి వివరాలకు స్థానిక పంచాయితీ కార్యాలయాన్ని సంప్రదించాలని వారు కోరారు.

# నేరాలు-దారుణాలు

## రేపు చిలకలగండి అమ్మవారి ఆలయంలో వేలం పాట

*అశ్వారావుపేట రూరల్, మార్చి 10 ప్రభాతవార్త:*

చిలకలగండి ఆలయంలో జరుగు జాతర మహోత్సవాల్లో దుకాణాల ఏర్పాటుకై ఈనెల 12న అనగా రేపు ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఇఒ ఓ ప్రకటనలో తెలిపారు. చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతాయని ఈ నేపథ్యంలో జాతరలో ఏడు రోజుల పాటు కొబ్బరి కాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు, లడ్డూ పులిహోర అమ్ముకొనుటకు, ఐస్‌క్రీమ్ కూల్‌డ్రింక్స్ అమ్ముకొనుటకు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనుటకు గాను దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు అధికారుల సమక్షంలో వేలంపాట జరుగుతుందని తెలిపారు. ది.05.04.2024 నుండి 11.04.2024 వరకూ ఏడు రోజుల పాటు దుకాణాలు నిర్వహించుకునేందుకు ఈనెల 12వ తేదీ మంగళవారం ఉదయం 11గంటలకు ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ముందుగా ధరావత్ సొమ్ము చెల్లించి వేలంపాట నిబంధనల మేరకు వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ - రూ. 7.40 విలువైన సొత్తు రికవరీ



*కల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త*

అంతర్‌రాష్ట్ర దొంగలను కల్లూరు పోలీస్‌లు అదుపులోకి తీసుకున్నట్లు కల్లూరు ఏసిపి రఘు ఆదివారం కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కల్లూరులోని తిరువూరు క్రాస్ రోడ్డు వద్ద పోలీస్ తనిఖీలో భాగంగా కారులో వెళుతున్న అనిల్‌కుమార్, భీమిలి రాజ్‌కుమార్, కారం రాము, రాజ్‌కుమార్ అను నలుగురు వ్యక్తులను విచారించగా వారు పలు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారన్నారు. ఈ వ్యక్తులు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లందు, అన్నపురెడ్డిపల్లి, వరంగల్ జిల్లాల్లోని నర్సంపేట, కరీంనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో, ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లాలలో పలు దొంగతనాలకు పాల్పడ్డారని వారి వద్ద నుండి 97 గ్రాముల బంగారం, 120 గ్రాముల వెండి, మూడు ద్విచక్ర వాహనాలు మొత్తం రూ. 7.4 లక్షల రూపాయలు విలువగల సొత్తను రికవరీ చేసి నలుగురు అంతర్‌రాష్ట్ర దొంగలను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. గతంలో వీరందరిపై పలు కేసులు ఉన్నట్లు వివరించారు. దొంగలను పట్టుకునేందుకు సహకరించిన సిపిఎస్ ఎసిపి రవి, సత్తుపల్లి సీఐ కిరణ్, కల్లూరు ఎస్సై షాకీర్‌లను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అభినందించినట్లు తెలిపారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలి

*కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, టీఎస్‌జిఎల్ఐ, మెడికల్ రియంబర్స్‌మెంట్, సరెండర్ లీవ్ తదితర బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పీఆర్టీయు కామేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి.రాములు ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ.... పెండింగ్‌లో ఉన్న 4డీఏలను, పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు.అదే విధంగా పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మన్‌లు లేకపోవడం వల్ల స్కూల్ గ్రాంట్లు విడుదల చేయలేని పరిస్థితి ఉందని, కావున స్కూల్ గ్రాంట్లు విడుదలకు తగిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఆగిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను రాబోయే వేసవిలో చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో సంఘ నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, కె.వెంకటరమణ, మురళీధర్‌రెడ్డి, నాగిరెడ్డి, జై బా, డి.మాలిక, కే.నాగలక్ష్మీ, బి.జయ, కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.




# భద్రాద్రికి వైభవం తేవాలి

**-ఎస్కే అజీం ... టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలంకు వైభవం తీసుకువచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీడీపీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎస్కే అజీం ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భద్రాద్రికి సీఎం రేవంత్‌రెడ్డి రాకను తాము స్వాగతిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో అమలుకు నోచుకోని సుందర భద్రాద్రిని తక్షణమే చేపట్టాలని కోరారు. ఇందుకోసం రూ.1000కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కరకట్ట ఎత్తు పెంచడంతో పాటు కరకట్టను విస్తరించాలని కోరారు. భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీకి తక్షణమే ఎన్నికలు జరపాలని కోరారు. ఆంధ్రలో కలిసిన భద్రాచలంకు చెందిన 5 గ్రామపంచాయతీలను తెలంగాణలోకి తీసుకువచ్చే విధంగా తెలంగాణ, ఏపీ సీఎంలు చొరవ చూపి కేంద్రాన్ని ఒప్పించి భద్రాచలంలో స్థల సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని తద్వారా బాలికలకు ఉన్నత విద్య కల్పించాలని సూచించారు. నాలుగు రాష్ట్రాల కూడలిగా ఉన్న భద్రాచలంను మెడికల్ హబ్‌గా గుర్తించి ఉన్న ఏరియా ఆసుపత్రిని అధునాతన సౌకర్యాలతో మెరుగు పరచాలని కోరారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో సిబ్బంది నియామకం జరపాలని, డాక్టర్లను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పర్ణశాలను తక్షణమే మండలంగా ప్రకటించి అక్కడ రామాయణం థీమ్ పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. చర్ల తాలిపేరు ప్రాజెక్టును ఆధునీకరించి భద్రాచలం వరకు తాలిపేరు నీళ్ళు మళ్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. చర్లలో ఎన్నో ఎండ్లుగా అపరిశృతంగా ఉన్న గొత్తిపేట చెక్‌డ్యాం నిర్మాణం గావించాలన్నారు. దుమ్ముగూడెం మండలంలో ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని,



మోదికుంట, పాలెంవాగు ప్రాజెక్టులను మరమ్మత్తులు చేసి రైతుల పంట పొలాలకు నీళ్ళు మళ్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ములుగు జిల్లాలో కలిపిన వెంకటాపురం, వాజేడు మండలాలను తిరిగి భద్రాచలం డివిజన్‌లోకి తీసుకువచ్చి భద్రాచలం నియోజకవర్గాన్ని బలోపేతం చేయాలని సూచించారు. సారపాక వరకు రైల్వేలైన్‌ను విస్తరించి భద్రాచలం పుణ్యక్షేత్ర అభివృద్ధి పాటుపడాలని కోరారు. భద్రాచలం దివ్యక్షేత్రాన్ని టెంపుల్‌సిటీగా చేస్తూ ప్రతి ఏటా ఇక్కడ నిర్వహించే ముక్కోటి, శ్రీరామనవమి వేడుకలకు ప్రభుత్వం నిధులు వెచ్చించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణం వ్యాపారపరంగా అభివృద్ధి చెందేందుకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తూ చిన్న, సన్నతరహా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని కోరారు. పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు ఇందులో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిశ్పక్షపాతంగా నిజమైన అర్హులకే పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలన్నింటిపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవిస్తామని వెల్లడించారు. పుణ్యక్షేత్రాన్ని దృష్టిలో పెట్టుకుని ఇక్కడ జరిగే బెల్ట్‌షాపు దందాకు ఇకనైనా స్వస్తి పలికేలా చొరవ తీసుకోవాలని సీఎంను కోరారు.

## టీపీఈటీఎఫ్ ఎలక్ట్రికల్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం టీపీఈటీఎఫ్ ఎలక్ట్రికల్ యూనియన్ క్యాలెండర్, డైరీ భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు రత్నం రమాకాంత్, జాయింట్ సెక్రటరి బొంబోతుల రాజీవ్, యూత్ అధ్యక్షుడు గాడి విజయ్, ఉపాధ్యక్షుడు పుల్లగిరి నాగేంద్ర, ట్రెజరర్ టీపీఈటీఎఫ్ ఎలక్ట్రికల్ యూనియన్ జిల్లా, భద్రాచలం మండల అధ్యక్షుడు చుక్క సుధాకర్, గౌరవఅధ్యక్షుడు చీపుర్ల శ్రీనివాస్ సెక్రటరి రహీం, ట్రెజరర్ పుల్లారావు, సభ్యుడు జెమిని శ్రీనివాస్, కే.బాలు, ప్రదీప్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి నిలయంగా జరిగిన బహుబాషా కవి సమ్మేళనంలో పాల్గొన్న భద్రాద్రి వాసి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



మహిళా దినోత్సవం సంబురాలలో భాగంగా అక్షర యాన్ ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ఘనంగా మహిళా బహుబాషా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం పట్టణానికి చెందిన ఆల్‌పెన్షనర్స్ అండర్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ సభ్యురాలు, ప్రముఖ కవయిత్రి సోంపాక సీత పాల్గొని తమ కవితా గానాన్ని ఆలపించారు. సంబంధిత అధికారులు, పర్యావరణ స్ఫూర్తి నింపే విధంగా సిరాక్ పాట్ విత్ ప్లాంట్‌లను కవయిత్రులకు బహూకరించారు. ఈ సందర్భంగా సోంపాక సీతకు పట్టణంలోని ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యుడు, భద్రాచలం తెలంగాణ సాహితీ బాక్సులు, పలువురు సాహిత్య అభిమానులు, కవయిత్రి సోంపాక సీతకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి.ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కోశాధికారి డీ.కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు ఎస్.రాజబాబు, టీ.శివప్రసాద్, నాయకులు టీ.వీ.చలం బీజే.ఎల్.పీ.దాస్, వై.మంగయ్య, పలువురుపెన్షనర్లు ఉన్నారు.

## బలరాంనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బూర్గంపహాడ్ నాయకులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్‌ను భద్రాచలంలో ఆదివారం బూర్గంపహాడ్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు మారం వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతురెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బట్ట విజయ్‌గాంధీ, నాయకులు ఇంగువ రమేష్, బాధం రమేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## సీఎం సభకు తెదేపా శ్రేణులు వేలాదిగా కదలిరండి

**-పోటు రంగారావు టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

*సారపాక, ప్రభాతవార్త :*



నేడు మణుగూరులో జరగబోయే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన బహిరంగ సభకు తెలుగుదేశం, టీఎన్‌టీయూసీ శ్రేణులు వేలాదిగా తరలిరావాలని టీఎన్‌టీయూసీ పోటు రంగారావుతో పాటు బూర్గంపహాడ్ మండలం అధ్యక్షుడు తాళ్ళూరి జగదీశ్వరరావు, టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ కోరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ .. పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపులో క్రియాశీల పాత్ర పోషించిన తెలుగుదేశం, టీఎన్‌టీయూసీ శ్రేణులను నేటి బహిరంగ సభకు కాంగ్రెస్ జిల్లా నాయకత్వం ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కంచేటి వెంకటేశ్వరరావు, కాకర్ల సత్యనారాయణ, కన్నెదారి రమేష్, నాగూర్ వలి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి సీఎం ప్రకటన చేయాలి -పీవోడబ్ల్యూ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలం మణుగూరు పర్యటనల నేపథ్యంలో భద్రాచలం పినపాక నియోజకవర్గాల ప్రధాన సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేకించి గోదావరి నది ముంపు గ్రామాల సమస్య శాశ్వత పరిష్కారం చూపెట్టే విధంగా చర్యలు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సభలలో ప్రకటించాలని ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి నోటి ద్వారా ఒక శుభవార్త వినేలా ఆ ప్రకటన ఉండాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) భద్రాచలం డివిజన్ నాయకురాళ్ళు కోరారు. ఆదివారం బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ పంచాయతీ చింతలక్ష్మీనగర్‌లో జరిగిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ .. గోదావరి వరదలు పోలవరం ప్రాజెక్టు ముంపు బాధిత రైతు పంట నష్టాలను అంచనా వేసి తగిన పరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని, వరదలకు భయభ్రాంతులకు గురి చేస్తున్న కడియం ప్రాజెక్టుకు ప్రతిష్ట మరమ్మత్తులు చేపట్టాలని, గోదావరి నది కరకట్ట యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని, గోదావరి నది కరకట్ట యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. పెద్దగోని ఆదిలక్ష్మి, పీవోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఊక్లా, రాపర్తి లక్ష్మి, డివిజన్ నాయకురాలు కణతల ధనలక్ష్మి, డివిజన్ నాయకురాలు లత, సాధనపల్లి రవి, పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇంటి స్థలం, డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇల్లు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల పేదలకు కులమతాలకు సంబంధం లేకుండా ఇవ్వాలని మహాజన మహిళా సమైఖ్య (ఎంఎంఎస్) జిల్లా అధ్యక్షురాలు మేకల లత ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డా.తెల్లం వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లత మాట్లాడుతూ .. గతంలో మనుబోతుల చెరువు దగ్గర తాత్కాలిక గుడారాలు గుడిసెలు వేసి నిరుపేదలు తమకు ఇంటి స్థలం ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని, నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇల్లు నిర్మించి ఇవ్వాలని భద్రాచలం విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మా ఆర్థిక పరిస్థితులను మా ఇబ్బందులను తెలియజేసి మాకు ఇంటి స్థలం, ఇల్లు ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి సమస్య నా దృష్టిలో ఉందని, అర్హులైన పేదలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు మహాజన మహిళా సమైఖ్య జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, జిల్లా ఉపాధ్యక్షురాలు కంచర్ల కుమారి, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి శ్రీకారం

బోనకల్, మార్చి 10, ప్రభాతవార్త
మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం పాల్గొన్నారు. పలు బిటి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ముందుగా లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో





నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. తదుపరి ఆళ్లపాడు గ్రామం నుంచి గోవిందాపురం (ఏ) గ్రామం వరకు నిర్మించనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం గోవిందాపురం ఏ గ్రామంనుంచి మోటమర్రి వరకు నిర్మించనున్న బిటిరోడ్డుకు శంకు స్థాపన చేశారు. అనంతరం కలకోట గ్రామం నుంచి నారాయణపురం వరకు నిర్మించాల్సిన బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.



జర్నలిస్టులు సమస్యల పరిష్కరించాలని కోరుతూ పాత్రికేయులు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రెవెన్యూ, విద్యుత్, ఆర్అండ్బి శాఖలతో పాటు పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గా



ప్రసాద్, పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్, జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు, ఎంపిపి కంకణాల సౌభాగ్యం, వైస్ ఎంపిపి గుగులోత్ రమేష్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, కర్నాటి రామ కోటేశ్వరరావు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లకు గుదిబండగా మారిన
# బ్రీత్ ఎనలైజింగ్ టెస్టు

**మద్యం అలవాటు లేకున్నా రీడింగ్‌లు చూపెడుతున్న ఆర్టీసీ మిషన్లు**

**ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్న యాజమాన్యం**

**మద్యం సేవించకపోయినా డ్రైవర్‌కు రీడింగ్ చూపిన వైనం**

**ఆర్టీసీ డీపో ముందు బైఠాయించిన డ్రైవర్**

మధిరరూరల్, మార్చి 10, ప్రభాతవార్త:
మధిర ఆర్టీసీ డిపోలో ప్రతిరోజూ డ్రైవర్లకు బ్రీతింగ్ చెకింగ్ చేయటం జరుగుతుంది. ఆదివారం ఓ డ్రైవర్‌కు బ్రీతింగ్ చెక్ చేయగా 16పాయింట్లు వచ్చిందనే కారణంతో ఆర్టీసీ యాజమాన్యం డ్యూటీకి పంపించకపోవడంతో ఆడ్రైవర్ తనకు ఎలాంటి మద్యం అలవాటు లేదని అయినా కూడా తనకు బ్రీతింగ్ టెస్టులో 16పాయింట్లు రావడం ఏంటని ప్రశ్నిస్తూ మధిర ఆర్టీసీ డిపో ముందు బైఠాయించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన



వివరాలిలా ఉన్నాయి.

మధిర ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న సంద్ర నాగేశ్వరరావుకు ఆదివారం ఉదయం బ్రీతింగ్ టెస్టు చేయగా 16పాయింట్లు చూపించిందనే కారణంతో అతనికి ఆర్టీసీ యాజమాన్యం డ్యూటీ వేయలేదు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ 2009నుంచి మధిర ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నానని, తనకు మద్యం అలవాటు లేకపోయినా ఆర్టీసీ యాజమాన్యం తనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. తనక ఒక్కపొడి, లవంగాలు తప్ప ఇంకేమీ తీసుకున్న దాఖలాలు లేవని తప్పుడు సమాచారంతో నన్ను రిమూవ్ చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు.

ఇదిలా ఉంటే గత రెండురోజుల క్రితం మరొక ఆర్టీసీ డ్రైవర్ అమర్లపూడి వెంకట్‌కు బ్రీతింగ్ టెస్టు చేయగా 369పాయింట్లు రాగా మరలా దగ్గర్లోని ఎర్రుపాలెం వెళ్లి చెకింగ్ చేసుకోగా 0పాయింట్ వచ్చిందని ఆర్టీసీ అధికారులకు ప్రశ్నించినప్పటికీ సమాధానం చెప్పేవారే కరువయ్యారని ఆరోపించారు. డిపో మేనేజర్ శంకర్రావ్, ఎస్ఐ దామోదర్‌లు ఆర్టీసీ డ్రైవర్లపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారన్నారు. తమకు మూడేళ్ల నుంచి యూనిఫాం ఇవ్వకుండా ఆర్టీసీ యాజమాన్యం చోద్యం చూస్తుందని ఆరోపించారు. ఆర్టీసీ జిల్లా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.




## సమస్యలు పరిష్కరించాలని భట్టికి వినతి



బోనకల్, మార్చి 10, ప్రభాతవార్త
గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిఎస్ యుటిఎఫ్ బిసి వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు బిసి వెల్ఫేర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లివింగ్‌స్టన్ ఆదివారం కలకోటలో వినతి పత్రం అందించారు. లైబ్రేరియన్స్, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, స్టాఫ్ నర్సు ప్రమోషన్స్ గురించి, బిసి గురుకులాల్లో స్కూల్ టైమింగ్స్, డిప్యూటీ వార్డెన్, కేర్ టేకర్స్, హెల్త్‌కార్డు తదితర సమస్యలపై టిఎస్ యుటిఎఫ్ గురుకుల విభాగం తరుపున వినతి పత్రం అందజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పదించి రెండు, మూడు రోజుల్లో దీనికి సంబంధించి అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారని లివింగ్‌స్టన్ తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

మధిరరూరల్, మార్చి 10, ప్రభాతవార్త:
మండల పరిధిలోని రొంపిమళ్ల గ్రామానికి చెందిన బుక్కరాజు లక్ష్మీనర్సింహారావు అనే రైతుకు చెందిన సూడి గేదె ఆదివారం నల్లవాగు ప్రాంతంలో మేత కోసం వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తూ విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న విద్యుత్, పోలీస్‌శాఖ వారు విచారణ చేపట్టారు. మృతిచెందిన గేదె విలువ రూ.80వేలు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు కోరాడు.

## కార్మికులకు ఉచిత వైద్యశిబిరం



మధిరరూరల్, మార్చి 10, ప్రభాతవార్త:
మధిర కార్మికశాఖ ఆధ్వర్యంలో లేబర్‌కార్డు ఉన్న కార్మికులకు ఆదివారం టీవీఎం పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. లేబర్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సీఎస్ఈ హెల్‌నతకేర్ డీఎం వైఎస్సార్ ప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్, మధిర కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మీట్మలు ఈ శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విజయ్, అనిల్, రాజు, జీవమణి, ఇందిర, దివ్య, మధు, రిజ్వాన, మధురవేణి, నవీన్ పాల్గొన్నారు.

## రూ.1500 కోట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు

**మండలంలో డిప్యూటీ సిఎం పర్యటన**

చింతకాని, మార్చి 10, ప్రభాతవార్త
నియోజకవర్గంలో పల్లెల లింకు రహదారుల నిర్మాణం పూర్తి చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఉప ముఖ్యమంత్రి మండలంలోని రాఘవాపురం, లచ్చగూడెం తదితర గ్రామాల్లో పర్యటించి రూ. 1500 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలో పొద్దుటూరు నుంచి పాతర్లపాడు వరకు రూ. 700.00 లక్షలతో 5.30 కి.మీ మేర నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు, రాఘవాపురం నుంచి అల్లీపురం వరకు రూ. 200 లక్షలతో 1.70 కి.మీ రోడ్డుకు, రాఘవాపురం నుంచి లచ్చగూడెం వరకు రూ.320. 00 లక్షలతో 2.50 కి.మీ మేర నిర్మించనున్న బిటిరోడ్డు పనులకు లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు 277.25 లక్షలతో 3.00 కి.మీ వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.





నియోజకవర్గం అన్ని మారుమూల ప్రాంతాలకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి రవాణ వ్యవస్థను మెరుగు పర్చడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, అర్హులైన పేదలకు అభయ హస్తం, సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. అనంతరం లచ్చగూడెం శివారులో స్టేడియం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే



మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఆర్అండ్బి ఎస్ఇ శ్యాం ప్రసాద్, పంచాయతీ రాజ్ ఎస్ఈ చంద్రమౌళీశ్వరరావు, ఖమ్మం ఆర్డీఓ జి.గణేష్, ఆ పార్టీ మండలాధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్, మండల అధికార ప్రతినిధి కూరపాటి కిశోర్, కిసాన్ సెల్ మండలాధ్యక్షులు కొప్పుల గోవిందరావు, నాయకులు బందెల నాగార్జున తోటకూర ప్రగతి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.12 లక్షల గంజాయిపట్టివేత - యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: సీఐ ఇంద్రసేనారెడ్డి




జూలూరుపాడు, మార్చి 10 - ప్రభాతవార్త:
కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్థానిక పోలీసులు శనివారం సాయంత్రం పట్టుకున్నారు. నిషేధిత గంజాయి అక్రమంగా కారులో తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు జూలూరుపాడు ఇంచార్జి ఎస్సై మాచినేని రవి పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీలో కారులో అక్రమంగా గంజాయి తరలిస్తూ ఇదనదరు వ్యక్తులో హైదరాబాద్ గోషామహల్‌కు చెందిన దత్తాత్రేయ ఉపాధ్యాయ, రామారావు బిలాదర్‌లు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 61 కేజీ గంజాయి మూడు సెల్‌ఫోన్లు, బెలోనో కారును స్వాధీనపర్చుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.12 లక్షల 20 వేలు ఉంటుందని సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని, డ్రగ్ లాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. యువత, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని సమాజంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఆయన సూచించారు. జూలూరుపాడు సీఐ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని అవినీతి పరులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. పట్టుబడిన వారిని రిమాండ్‌కు తరలించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



పాల్వంచ రూరల్, మార్చి 10 - ప్రభాతవార్త:
మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ఆదివారం ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే



వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కే పాషా, పుల్లారెడినడ, మంగ్యా, బి.కృష్ణ, సంజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధుపై స్పష్టమైన ప్రకటన చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 :
దళిత బంధుపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని, తక్షణమే లబ్ధిదారుల ఖాతాల్లో దళిత బంధు నిధులు జమ చేయాలని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్, రాష్ట్ర కన్వీనర్ చిట్టిమల్ల సమ్మయ్యలు అన్నారు. ఆదివారం వారు మణుగూరు పట్టణంలో పినపాక దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుల కోసం తీసుకువచ్చే సంక్షేమ పథకాలను చట్టం చేయాలన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం లబ్ధిదారులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మడికొండ రమేష్, కె.చిన్నకృష్ణ, సంజీవ, శ్రీను, వేర్పుల సురేష్, జి.వెంకటేశ్వర్లు, రమేష్, చందు, ప్రసాద్, కృష్ణ, తిరుపతయ్య, నర్సయ్య, యాకయ్య, నవీన్, అనిల్, అరుణ, సంధ్య, ప్రేమ్‌కుమార్, రామ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నీతికి, నిబద్ధతతకు నిలువెత్తు రూపం పొదెం వీరయ్య

- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న



కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త:
తన రాజకీయ ప్రస్థానం మొదలు కాంగ్రెస్ పార్టీలో 35 సంవత్సరాలుగా పార్టీలోనే కొనసాగుతూ గెలుపోటములు చూసిన నికార్సైన కాంగ్రెస్ సైనికుడు, నీతికి, నిబద్ధతతకు నిలువెత్తు నిదర్శనం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. భద్రాచలం ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నుంచి అనేక రకాలుగా ప్రలోభాలు పెట్టినప్పటికీ ఏవీ కూడా కాంగ్రెస్ పార్టీ మీద ఉన్నటువంటి అంకితభావం మీద వారు ఇచ్చేటటువంటి డబ్బులు పూచికపుల్లతో సమానం అనుకున్నారని, అందుకే ప్రతిపక్షంలో అయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారన్నారు. ఆయనతన రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను చూశారని, ఇప్పుడు ఎవరో విమర్శలు చేస్తే ఆ విమర్శలను పట్టించుకునే పని ఆయనకు లేదని, గాడిదకు ఏం తెలుసుకున్న గంధపు చెక్క వాసన అన్నట్లుగా మచ్చలేని మనస్సు కలిగిన పొదెం వీరయ్యకు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం ఇస్తుందని అన్నారు. ఈసమావేశంలో రాజేశ్వరి, కల్యాణి, సరిత, రాణి, జానకి, జయ, గౌరి, కుమారి, దేవకి, నీరజ పాల్గొన్నారు.

## సీఎం సార్... ఉపాధిహామీ కూలీలకు న్యాయం చేయండి

కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త:



జిల్లాకు తొలిసారిగా విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సార్... ఉపాధిహామీ కూలీలకు న్యాయం చేయండి... రోజు కూలీ రూ.20 ఇస్తున్నారని, సగటు వేతనం ఇవ్వని దుస్థితి నెలకొందని, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లాలో ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు న్యాయం చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతర పేదలకు జీవనాధారంగా ఉన్న ఉపాధిహామీ పథకం అమలు జరుగుతున్న తీరుపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ పథకంలో జిల్లాలో 2,18,156 మంది పనిచేస్తున్నారని, వీరిలో 1,14,208 మంది గిరిజనులు, 30,886 మంది దళితులు, 73,082 మంది బీసీలు, ఇతరులు ఉన్నారని, వీరికి నోటిఫైడ్ వేతనం రోజుకు రూ.272 కాగా సగటు వేతనం కూడా ఇవ్వడం లేదని, చాలా చోట్ల రూ.20 రూపాయలు, రూ.30 మాత్రమే రోజు కూలీ ఇస్తున్నారని, వారానికి ఒకసారి వేతనం చెల్లించేలా చూడాలని అన్నారు

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సీఎం స్పందించాలి

కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త:



భద్రాచలం పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై స్పందించాలని ఇఫ్టూ నేత పి.సతీష్ కోరారు. ప్రస్తుత సీఎం పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న కాలంలో పాదయాత్రగా భద్రాచలం, ఇల్లెందు, మణుగూరు పర్యటనకు వచ్చినసందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు మా ప్రభుత్వం రాగానే న్యాయం చేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో పది సంవత్సరాలుగా దగాబడుతున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, ఈ హామీని సోమవారం భద్రాచలం పర్యటనకు వసునతన్న సీఎంను కలిసి వినతి పత్రం ఇవ్వనున్నామని, ఆయన చెప్పిన విధంగా హామీలు నెరవేర్చాలని అన్నారు.






## సింగరేణిలో ఉద్యోగాలకు వయోపరిమితిని పెంచాలి



కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త:
సింగరేణి సంస్థలో నిర్వహించే ఉద్యోగ నోటిఫికేషన్ ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల వయో పరిమితి 35 ఏళ్లకు పెంచాలని న్యాయవాది, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రమేష్‌నాయక్ కోరారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నోటిఫికేషన్ నంబర్ 01/2024 సింగరేణి పోటీ పరీక్షల ఉద్యోగ నోటిఫికేషన్ ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ కానయదర్ 272 పోస్టుల వయో పరిమితి 35 సంవత్సరాలకు పెంచాలని అన్నారు. పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘకాలం తర్వాత వచ్చిన సింగరేణి నోటిఫికేషన్‌లో 30 సంవత్సరాల వయో పరిమితి పెట్టడం ముమ్మాటికి వేల మంది నిరుద్యోగయువకులను మోసం చేయడమేనని, ఆకరుణ్య నియామాలకు 35 సంవత్సరాలు పెంచిన విధంగానే ఈ పోస్టులకు కూడా వయోపరిమితి పెంచాలన్నారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఈ అంశంపై చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సక్రు నాయక్, మంగీలాల్ నాయక్, మోహన్ నాయక్, ఆంగోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కామేష్



కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త:
బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జిగా కొత్తగూడెం పట్టణానికి చెందిన న్యాయవాది యెర్రా కామేష్‌ను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నియమించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీతో బీఆర్ఎస్ పొత్తులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. బీఎస్పీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ టీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావును గెలిపించి కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు. తనకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించినందుకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడుడాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, నాగుల రవికుమార్, యర్రంశెట్టి రాజేశ్వరి, కేతిని కుమారిలు పాల్గొని అభినందనలు తెలిపారు.

## కమ్మసేవా సమితి నూతన అధ్యక్షుడిగా బిక్కసాని

కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త:



కమ్మ సేవా సమితి నూతన జిల్లా అధ్యక్షుడిగా బిక్కసాని నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమ్మ సేవా సమితి సమావేశం ఆదివారం కొత్తగూడెంలో జరిగింది. ఈ సమావేశంలో 2024-25, 2025-26 సంవత్సరాలకు గాను బిక్కసాని నాగేశ్వరరావు అధ్యక్షులుగా కొనసాగనున్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు





**పాల్వంచ అర్బన్, - ప్రభాతవార్త:** మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి గుడిలో ఆదివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. తమను చల్లంగా చూడాలని వేడుకంటూ బోనాలు సమర్పించి అన్నప్రాసనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. పెద్దమ్మగుడిలో త్వరలో చేపట్టబోయే పునర్నిర్మాణ పనులకు పాల్వంచ గాంధీనగర్‌కు చెందిన అమ్మవారి భక్తులు బంక రాము - కుమారి దంపతులు రూ.5016 విరాళంగా అందజేశారు. అర్చకులు వారికి ఆశీర్వచనం చేశారు. ఈ నెల 13వతేదీన దేవాలయంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రజనీకుమారి తెలిపారు. మద్యాహ్నం 2 గంటల నుంచి వేలంపాట ఉంటుందని, అమ్మవారికి చెందిన షాపులు, తలనీలాలు పోగు చేసుకొను, చీరెలు పోగు చేసుకునే లైసెన్సు హక్కు, పూలు, పూలదండలు అమ్ముకునేందుకు, దేవాలయ ప్రాంగణంలో ఫోటోలు తీసుకునేందుకు లీజులు, లైసెన్సులు హక్కులు పొందేందుకు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించబడుతుందని అన్నారు.

## సీఎం బహిరంగసభను విజయవంతం చేయండి



**పాల్వంచ అర్బన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారిగా జిల్లా పర్యటనకు సోమవారం రానున్నారని, ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు నూకల రంగారావు ప్రజలను కోరారు. ఆదివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో పార్టీ శ్రేణులతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 11న మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్‌లో జరిగే తెలంగాణ సీఎం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాల్వంచ నుంచి బహిరంగ సభకు వెళ్లేందుకు పాల్వంచ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, పాల్వంచ పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో బయల్దేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భట్టు మురళి, కొమ్రరాజు విజయ్, సాంబయ్య, ఉపేందర్, ఒలపల్లి రాంబాబు, కట్టా సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సార్... మా సమస్యలు పరిష్కరించండి...

## - ఏజెన్సీ గడ్డపై తొలిసారిగా అడుగుపెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి
## - సమస్యలు విన్నవించేందుకు సిద్దమవుతున్న ఏజెన్సీ వాసులు

### - బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు హామీ ఇస్తారా.? - కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి...

**కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మన నిధులు, మన నీళ్లు.. మన నియామకాల అనే నినాదంతో పదేళ్ల పాటు పరిపాలించిన గత ప్రభుత్వంలో ఎవరికీ ఎలాంటి న్యాయం జరగలేదని... మమ్మల్ని గెలిస్తే మీకు అది చేస్తాం.. ఇది చేస్తాం... అందరినీ సమానంగా చూసి అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంలో... రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ఎనుముల రేవంత్‌రెడ్డి తొలిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సోమవారం అడుగుపెట్టనున్న సందర్భంగా జిల్లా సమస్యలు ఏకరువు పెడుతున్నాయి. మా సమస్యలు పరిష్కరించండి సార్.. అంటూ ఏజెన్సీ వాసులు సీఎంకు తమ సమస్యలను విన్నవించేందుకు సిద్దమవుతున్నట్లు తెలుస్తోంది. ఏజెన్సీ గడ్డపై తొలిసారిగా సీఎం హోదాలో అడుగుపెట్టనున్న సీఎంకు తమ సమస్యలు విన్నవించుకుంటే పరిష్కారం అవుతాయని అందరూ ఆశాభావంతో ఉన్నారు. అయితే సీఎం సార్ వచ్చి ఏజెన్సీ జిల్లాపై వరాల జల్లు కురిపిస్తారని, అభివృద్ధికి నిధులు విడుదల చేస్తారని అనుకుంటున్నారు. అయితే జిల్లాలో ప్రధానంగా ఉన్న సమస్యలు ఇలా ఉన్నాయి...

1. భద్రాచలం ముంపు ప్రాంత సమస్య... (అధిక వర్షాలు కురిసిన ప్రతీ సారి ప్రజలు తమ ఇల్లు వాకిలి వదిలి పునరావస కేంద్రాలకు వెళ్తున్నారు. తమ సర్వస్వం కోల్పోయి మరలా తమ ఇళ్లకు చేరుకొని నిలదొక్కుకునేందుకు ఆర్థికంగా మరింత ఇబ్బందులు పడుతున్నారు.)
2. జిల్లాలో ఇతర ముంపు ప్రాంతాల సమస్య.
3. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆలయ అభివృద్ధి.
4. పాండురంగాపురం రైల్వేలైన్ పునరుద్దరణ, భద్రాచలం వరకు పొడిగింపు
5. కొత్తగూడెం జిల్లా కేంద్రం కావడంతో కొత్త రైల్వేలైన్లు ఏర్పాటు
6. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి.
7. ఉపాధి అవకాశాలు కల్పనలో భాగంగా జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు
8. సింగరేణిలో కొత్త గనులు ఏర్పాటు
9. గత ప్రభుత్వంలో కానీ, ఇప్పుడు కానీ జిల్లా నుంచి ఎవరికీ మంత్రి పదవి కేటాయించపోవడం వల్ల జిల్లాలో తగిన అభివృద్ధి పనులు జరగడం లేదు.
10. కొత్త రోడ్లు, వంతెనల ఏర్పాటు
11. బెల్టు షాపులు, కల్తీ మద్యం నివారణ చేస్తారా...
12. జిల్లాలో శాంతిభద్రతల సమస్య...

ఇవి ప్రధానంగా ఉన్న సమస్యలు వీటిపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించి వాటి పరిష్కారానికి ఖచ్చితమైన హామీ ఇస్తారని జిల్లా వాసులు ఆశిస్తున్నారు.

## స్వామి వివేకానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :** స్వామి వివేకానంద ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కామేపల్లి మండలం ఆర్కేపురం గ్రామానికి చెందిన ఏపూరి అనిత, అమిరినేని జయమ్మలకు రూ.50వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.వివేకానంద సేవా సమితి సభ్యులు గుత్తా వెంకటేశ్వరరావు సారధ్యంలో వారికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు.పేద రైతు కుటుంబాలకు వివేకానంద ట్రస్ట్ ఆర్థిక సహాయం అందించటం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య, భూక్యా శ్రీనునాయక్,మండల పార్టీ అధ్యక్షులు జర్పుల రామారావు,మండల నాయకులు కొమ్మినేని భద్రయ్య తదితరులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.




## సంఘం సమైక్యంగా ఉండాలి



**పాల్వంచ, మార్చి 10 - ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆటో యూనియన్ సమావేశం ఆదివారం వరనతక సంఘంభవన్‌లో జరిగింది. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు నూకల రంగారావులు మాట్లాడారు. సంఘమంతా సమైక్యంగా ఉండాలని, స్పెషల్ డ్రైవ్ ద్వారాస్థానిక శాసన సభ్యులు ద్వారా లైసెన్సులు, బ్యాడ్జీలు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఉచిత బస్సుల వల్ల ఆటోలకు ఏమైనా నష్టం జరిగి ఉంటే దానికి ప్రత్యామ్నాయంగా రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. అతిథులను యూనియన్ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వ్యవస్థాపక అధ్యక్షుడు రషీద్, సీపీఐ మండల కార్యదర్శి పూర్ణ, బండి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కొమర్రాజు విజయ్, పేటేటి నరేష్, గౌస్, సందీప్, రాము, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి




**పాల్వంచ, మార్చి 10 - ప్రభాతవార్త:** మహిళలందరూ పురుషులతో సమానంగా పోటీ పడుతూ అన్ని రంగాల్లో రాణించాలని పట్టణ మహిళా ఎస్సై గంజి స్వప్న అన్నారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సమాఖ్య నాయకురాలు సత్యవతి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి ఎస్సై పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతీ మహిళ చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, యుక్త వయస్సులో ఆకర్షణలకు గురికాకుండా సరైన జీవన మార్గాన్ని అనుసరించడం ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు తమ కూతుర్లను చదువు వైపు అడుగులు ముందుకు సాగేలాగా చొరవ చూపాలని, ప్రతీ మహిళ ఆర్థిక స్వావలంభన సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో భిక్కుమల్లు కవిత, పద్మజ, గాలి పద్మ, లక్ష్మీ, మేరమ్మ, హైమా, సింధు, లక్ష్మీ, పి.పద్మ, రమ, నాగమణి, ఈశ్వరమ్మ, సంఘమిత్ర, రాధమ్మ, అమ్మి, భాను, ఊక లక్ష్మీ పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం



**పాల్వంచ రూరల్, మార్చి 10 - ప్రభాతవార్త:** పీఆర్‌టీయూ టీఎస్‌పాల్వంచ ఆధ్వర్యంలో కేశవాపురంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా అధ్యక్షురాలు సుధాశ్రీ, ప్రభావితల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్వంచ ప్రభుత్వ వైద్యురాలు అనూషలక్ష్మీ, వాసవీ క్లబ్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు రోజా పాల్గొని ఈ ఏడాది ఉద్యోగ విచరణ పొందనున్న మహిళా ఉపాధ్యాయులు వై. శ్రీదేవి, టీచర్ రత్నకుమారి, విజయలక్ష్మీ, పద్మావతి, వెంకటనర్సమ్మతో పాటు అంతర్జాతీయ క్రీడాకారిణి సింధుతపస్వీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రవికుమార్, మండల అధ్యక్షుడు సంగమేశ్వర్‌రావు, కిరణ్‌కుమార్, కాంతారావు, ప్రభావతి, కరుణకుమారి, వెంకటేశ్వరరెడ్డి, పూర్ణచందర్‌రావు, పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్





## ఆర్‌ఓబి కింద దర్జాగా కబ్జాలు

## రోడ్డుపైనే తోపుడు బండ్లు, బడ్డీకొట్ట నిర్వహణ

## కబ్జాదారులకు అండగా కేటుగాళ్లు...

## చోద్యం చూస్తున్న అధికారులు

## ఇబ్బందుల్లో సామాన్య ప్రజలు, వాహనదారులు

**బోనకల్, మార్చి 10, ప్రభాతవార్త**

అక్రమాలకు కాదేది అనర్హం అన్నట్టుగా బోనకల్ నడిబొడ్డున కబ్జాదారులు మరోసారి బరితెగించారు. వీరికి తెర వెనుక కొందరు కేటుగాళ్లు అండగా నిలవడంతో ఆర్‌ఓబి కింద దర్జాగా కబ్జాలకు పాల్పడుతున్నారు. సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ వి.వి.గౌతమ్ ఆదేశాలను సైతం బేఖారత్ చేసి రోడ్లపై తోపుడు బండ్లు, బడ్డిలు పెడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీంతో సామాన్యులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే తమకేమీ పట్టనట్టుగా వారు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది. రెండు సంవత్సరాల క్రితం బోనకల్ ఆర్‌ఓబి కింద ఉన్న ఖానాలలో నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది దుకాణాలు పెట్టుకుని వ్యాపారాలను సాగించేవారు. అక్రమంగా కొందరు బడ్డీలు పెట్టి అద్దెలకు ఇవ్వడంతో వారు అనతి కాలంలోనే లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ స్థలంలో డబ్బులు పెట్టి అద్దెలకు ఇచ్చి లక్షలాది రూపాయలు సంపాది ంచడంతో కొన్ని ఘర్షణలు కూడా తరుచూ జరిగేవి.



ఈ వ్యవహారంతో పాటు రోడ్లపైకి తోపుడు బండ్లు, బడ్డీల నిర్వహణ వల్ల నిరంతరం ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొని తరుచూ ప్రమాదాలు కూడా జరిగేవి. ఇలా జరుగుతున్న క్రమంలో కలెక్టర్ బోనకల్ మండలాన్ని సందర్శించిన క్రమంలో స్వయంగా ఆయన ట్రాఫిక్ ఇబ్బందులకు గురి కాగా ఆర్‌ఓబి కింద స్థలాల కబ్జాపై దృష్టి సారించారు. నాడు వెంటనే జిల్లా రెవెన్యూ, పోలీసు, ఆర్‌అండ్‌బి శాకల అధికారులకు ఆక్రమణ వెంటనే తొలగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో వారు ఆక్రమణలు తొలగించే క్రమంలో కబ్జాదారులు అన్ని రాజకీయ పార్టీ నాయకులను సంప్రదించి ఆక్రమణలను తొలగించకుండా చూడాలని వినతి పత్రాలతో పాటు పలు రకాల ఆందోళనలు చేపట్టారు. అయినప్పటికీ జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆస్తులను రక్షించాలన్న దృఢ సంకల్పంతో ఆక్రణలను తొలగించేలా చూసి పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేకమైన నిధులను మంజూరు చేయించారు. దీంతో ఆర్‌ఓబి ఖానా కింద పార్కింగ్, పిల్లలు ఆడుకునేందుకు క్రీడా పరికరాలను ఏర్పాటు చేయడంతో పాటు పూర్తిగా రక్షణ కంచెను వేయించారు. వాహనాలు పెట్టుకునేందుకు ప్రత్యేకమైన పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు. అన్ని సౌకర్యాలను కల్పించి సువిశాలమైన వాతావరణాన్ని ఆర్‌ఓబి కింద ఏర్పాటు చేసినందుకు మండల ప్రజలు కలెక్టర్‌కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. కాని ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల తర్వాత కొందరు కేటుగాళ్ల కబ్జాదారులకు అండగా నిలిచి మళ్లీ రోడ్డు పక్కల బడ్డీలు, తోపడు బండ్లు పెట్టుకునే విధంగా ప్రోత్సహించారు. వారు ఇచ్చిన అండతో కలెక్టర్ ఆదేశాలను మరిచి రోడ్లపై తోపుడు బండ్లు, బడ్డీలు పోటాపోటీగా పెడుతున్నారు. దీంతో వాహనదారులు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోకపోవడంతో వారి పాత్రపైనే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కబ్జాదారులకు అండగా నిలిచేందుకు కేటుగాళ్ల సంప్రదింపులు జరిపి ఉంటారన్న చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకునేందుకు ప్రభుత్వ ఆస్తులను రక్షించేందుకు సామాన్య ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు కంకణ బద్ధులై పనిచేయాలని కలెక్టర్ ఆదేశాలు గౌరవించి ఆయన లక్ష్యానికి అనుగుణంగా కబ్జాదారుల భరతం పట్టాలని కబ్జాలను తొలగించాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి సీఎం స్పష్టమైన విధానం ప్రకటించాలి

**- నిధులు కేటాయించి... అభివృద్ధి పర్చాలి**

**- హామీలు ఇవ్వడం కాదు ఆచరణాత్మక విధానం కావాలి**

**- విలేఖరుల సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్**




**కొత్తగూడెం, మార్చి 10 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్రాభివృద్ధికై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన విధానం ప్రకటించాలని, నిధులు కేటాయించి జిల్లా సమగ్రాభివృద్ధి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ అన్నారు. ఆదివారం స్థానిక మంచికంటి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాకు తొలిసారిగా సోమవారం వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సీపీఎం జిల్లా కమిటీగా స్వాగతం చెప్పున్నామని అననఆనరు. జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన హామీలు ఇవ్వాలని, ఆచరణాత్మకమైన పాత్ర పోషించేలా నిధులు కేటాయించాలని కోరారు. మెడికల్ కాలేజీలో సరైన సౌకర్యాలు లేవని, జిల్లా ప్రధాన ఆస్పత్రిలో వైద్యుల కొరత ఉందని అన్నారు. దీనివల్ల ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని చెప్పారు. వైద్య పరికరాలు, వైద్యుల సంఖ్యతో పాటు సిబ్బందిని కూడా సమర్పించి అభివృదినద చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఈ జిల్లాలోని వైదనయం అందుబాటులో వచ్చే విధంగా జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేఉయాలని కోరారు. షెడ్యూల్‌నడ పరిశ్రమల్లో కనీస వేతనం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, పరిశ్రమలకు కేంద్రంగా ఉన్న జిల్లాలో సంఘటిత కార్మిక వర్గానికి అండగా నిలబడి కనీస వేతనాలు అమలు జరిగే చూడాలని, అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూాలు అందేలా సమగ్రమైన ఆచరణాత్మకమైన హామీ ఇవ్వాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. ఈ హామీలు నిర్దిష్ట సమయంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎంబీ నర్సారెడ్డి, లిక్కి బాలరాజు, భూక్యా రమేష్, రేపాకుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




## మున్నూరు కాపులతో ఫైనాన్స్‌కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**అన్ని రంగాల్లో కాపులకు ప్రాతినిధ్యం కల్పించాలి**

**విలేకర్ల సమావేశంలో మున్నూరు కాపుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య**

**ఖమ్మం,మార్చి10, ప్రభాతవార్త:-**

మున్నూరు కాపులకు ప్రత్యేక ఫైనాన్స్‌కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు కాపులతో సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని, తమ సమస్యల పరిష్కారం కోసం దశాబ్దాలుగా ఆందోళనలు నిర్వహిస్తున్నా కూడా సరైన గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఈ ప్రభుత్వమైన తమ మున్నూరు కాపులకు సరైన ప్రాధాన్యత కలిపించి ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్నూరు కాపులకు జరుగుతున్న అన్యాయంపై దశాబ్దాల కాలంగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నామని కాని సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వెల్లిబుచ్చారు. ఈ విలేకర్ల సమావేశంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, ఈసి సభ్యులు పసుపులేటి దేవేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి గలిశెట్టి అజయ్‌కుమార్, జిల్లా కోశాధికారి జాబిశెట్టి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు మాదోరి పూర్ణ, జిల్లా యూత్ అధ్యక్షులు పారా ఉదయ్, జిల్లా నాయకులు మాలిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి

**ఖమ్మంకల్చరల్, మార్చి10,ప్రభాతవార్త:**



ఖమ్మంనగరం భక్తరామదాసు కళాక్షేత్రం స్వర మాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమ రావు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యతగా జి. విద్యాసాగర్ వ్యవహరించారు. స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల స్వర్గీయ పద్మవిభూషన్ యస్.పి .బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన తెలుగు సినీ గీతాలను టి.నిర్మల, కుమారి నాగార్జున పావని, ఆదిరాజు పురుషోత్తం, ఆకుల గణపతిరాజు, యం. ఇజ్రాయిల్, ఎ.పున్నయ్య ,ప్రకాష్, ఎస్‌కె.ఇమామ్, కె.సుధాకర్‌రావు, ఎం.ఆదినారాయణ, ఖమ్మం వారిచే గీతాలు ఆలపించి రంజింపచేశారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**ఖమ్మం కల్చరల్, మార్చి10, ప్రభాతవార్త:-**

ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ సతీమణి జిల్లా మొదటి మహిళా గుమ్మడవెల్లి శ్రీదేవి ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా ఖమ్మంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిటిసి ఖమ్మం జిల్లా ఆఫీసర్ రేగూరి వాసవి ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ ఎర్రం సుజాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రెసిడెంట్స్ సెక్రటరీ ట్రెజరర్స్ ఆఫీసర్స్ వంద మంది మహిళలకు ఆటల పోటిలు నిర్వహించి ఘన సన్మానం చేసి అనంతరం కేక్ కట్ చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని మన వాసవి మాత సేవలో ప్రతి ఒక్కరూ మెంబర్‌షిప్ తీసుకొని వారి ఫస్ట్ ప్రోగ్రామ్‌గా అయ్యర్ చదువులలో మెరిట్ స్టూడెంట్స్ ఆర్ధికంగా ఇబ్బందిపడిచదువు ఆపేసే పరిస్థితిలో ఉన్న వారికి చేదోడుగా ఉంటూ ఒక విద్యార్థినైనా దత్తత తీసుకొని పూర్తి చదువు చదివించి వారిని ప్రయోజకలుగా చేసి వారి తల్లిదండ్రులకు ఆసరాగా ఉండేలా చూడాలని సూచించారు. చదువుకునే విద్యార్థులకు నోట్‌బుక్స్ పెన్ను వారికి కావాల్సిన పాఠ్యపుస్తకాలు అందించాలని వాళ్ల దినోత్సవ సందర్భంగా మహిళలను కోరారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన డిఐజి రంగనాథ్ దంపతులు

ఖమ్మం,మార్చి10, ప్రభాతవార్త:- ఇటీవల వివాహవేడకతో ఒక్కటైన నూతన వధూవరులను వరంగల్ రేంజ్ డిఐజి ఏవీ రంగనాథ్ దంపతులు ఆశీర్వదించారు.ప్రముఖ విద్యావేత్త బిఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు గుండాల కృష్ణ కుమార్తె ధాత్రి వివాహం జరిగిన విషయం తెలిసిందే.కాగా వివాహ వేడుకకు హాజరుకాలేకపోయిన డిఐజి రంగనాథ్ సతీసమేతంగా ఆదివారం ఖమ్మం వచ్చి కృష్ణ ఇంటికి వెళ్లారు.వివాహ వేడుక విశేషాల గురించి అడిగి తెలుసుకున్న వారు వధూవరులకు ఆశీస్సులు అందించారు.

## ఐజి రంగనాథ్‌కు అపూర్వ స్వాగతం

క్రైం,ఖమ్మం,మార్చి10, ప్రభాతవార్త:-



తెలంగాణ రాష్ట్ర మల్టీజోన్-1 ఇం టిలిజెన్స్ జన రల్(ఐజి) జనరల్ హోదాలో పదవి బాధ్యతలు స్వీ కరించడం అనం తరం ఆదివారం తొలిసారి ఖ వ ు్ం విచ్చేశారు. పోలీస్ కమీషనరేట్ కమీషనర్ సునీల్‌దత్ ఆధ్వర్యంలో రంగనాథ్‌కు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పుష్పగుచ్చాన్ని అందజేసి ఆయన్ను స్వాగతించారు.సోమవారం ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ప్రప్రథమంగా భద్రాచలం విచ్చేస్తున్న సందర్భంగా ఆయన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించడానికి రంగనాథ్ భద్రాచలం వెళ్తూ మార్గమధ్యలో ఖమ్మంలో కొద్దిసేపు ఆగారు.పూర్వపు ఖమ్మం సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పనిచేసిన రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా పోలీస్ అధికార యంత్రాంగం ఆప్యాయంగా పలకరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏసిపిలు ఎస్పీ.రమణ మూర్తి,బి.శ్రీనివాసులు,డి.ప్రసన్నకుమార్ ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు తుమ్మల పరామర్శ





రఘునాథపాలెం,మార్చి10, ప్రభాతవార్త:- రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం రఘునాథపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా అస్వస్థతకు గురైన ఓ వృద్ధున్ని పరామర్శించి ఆరోగ్యయోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.బూడిదంపాడులో ఇటీవల మృతి చెందిన గుడిబండ్ల గోవయ్య కుటుంబాన్ని సందర్శించారు.అక్కడ ఏర్పా టు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ రెండు కుటుంబాల ను పరామర్శించిన అనంతరం అన్ని విధాల ఆదుకుంటామని ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మహ్మద్ జావెద్,మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్,ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతిశాఖ అధ్యక్షులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, కళ్యాణం నర్సయ్య, తుమ్మలపల్లి నర్సయ్య,మందా గోపి, అంగడాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



ఖమ్మంకల్చరల్,మార్చి10, ప్రభాతవార్త:- తెలంగాణ మున్నూరుకాపు ఎంప్లాయిస్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎంబి గార్డెన్స్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు మేకల బిక్షమయ్య 80వ జన్మదినోత్సవం సందర్భంగా మేకల జనాబాయిలను ఘనంగా సన్మానించారు. మున్నూరుకాపు ఉద్యోగ విశ్రాంత ఉద్యోగ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వివిధ ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు అతిదుల ద్వారా బహుమతులు అంద జేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బిక్షమయ్య మాట్లాడుతూ మన కుల సంఘంలో బాధ్యతలు చేపట్టి మున్నూరు కాపు కులాన్ని అభివృద్ధి బాటలో పయనించాలని మహిళలు, ఉద్యోగ బాధ్యత ఒక వైపు కుటుంబ బాధ్యతలు మరోకవైపు నిర్వహిస్తారన్నారు. జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమయ్య,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాకం శ్యామ్‌బాబు తమ వాక్చతుర్యంతో అందరిని ఆకర్షించారు. కార్యవర్గ సభ్యులు అచ్యుత్, వాకచంద్రశేఖర్, నిమ్మల మురళీ,నాగమణి,నాగలక్ష్మి, తేజస్వి,మాధవి పాల్గొన్నారు.

# సంఘటితంగా ఉంటేనే సంఘం బలోపేతం

- యండి.అబ్దుల్ హకీమ్



కార్పొరేషన్, మార్చి10, ప్రభాతవార్త:- సంఘటితంగా ఉంటేనే మన సంఘం బలోపేతంగా ఉంటుందని తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఖమ్మం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు యం.డి.అబ్దుల్ హకీమ్ అన్నారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో జరిగిన ఉమ్మడి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ డ్రైవర్ల సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా తమ సంఘం పనిచేసుకుంటూ డ్రైవర్ల హక్కుల సాధనకు సైతం ఉద్యమాలు నిర్వహించి అనేక జీవోలో తెచ్చిన విషయాన్ని ప్రస్తావించారు.ఎజెండాలో గల మొత్తం 13అంశాలపై చర్చించి ఏకగ్రీవ తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు.తొలి అంశంకు సంబంధించి సర్వీస్‌లో ఉన్న రిటైర్డ్ అయిన డ్రైవర్ల ఇంటి శుభ కార్యక్రమాలకు గతంలో ఇచ్చిన 1,116కు బదులు నేటి నుంచి 2,116 రూపాయలు పెంచినట్లు పేర్కొన్నారు.రెండో అంశంకు సంబంధించి సర్వీస్‌లో ఉండగా సభ్యత్వం చెల్లించినవారు రిటైర్డ్ అయిన సభ్యులకు సంబంధించి ఆకాల మరణం చెందిన డ్రైవర్ల కుటుంబాలకు దహన సంస్కారాలకు ఐదువేల రూపాయలు, రిటైర్డ్ అయిన వారికి రూ.3000/-లు ఆర్థిక సహాయం ఇచ్చేందుకు తీర్మానించినట్లు తెలిపారు.నూతన సంవత్సరం సభ్యత్వాలు,రుసుము నూతన సభ్యుల విధి విధానాలు గురించి విస్తృతంగా చర్చించి తీర్మానం చేసినట్లు ప్రకటించారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తమ సభ్యులు నలుగురిపేర్లను రాష్ట్రప్రభుత్వానికి, రాష్ట్రకార్యాలయానికి పంపినట్లు తెలిపారు.మ్యూచవల్ ఎయిడెడ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ తీసుకున్న రెండు లక్షల రూపాయలు గురించి చర్చించి తిరిగి ఆసొమ్మును డ్రైవర్ల సంఘం తీసుకోవటంపై ఏకగ్రీవంగా తీర్మానం చేశామన్నారు.గత సంవత్సరం సభ్యత్వ రశీదు బుక్కులు తీసుకుని,కొత్త బుక్కులు ఇవ్వటంపై కూడా చర్చించామని అలాగే సర్వీస్‌లో ఉన్న ప్రతి ఒక్క డ్రైవర్ వివరాలు సమరి ్పంచాలని సూచించినట్లు, ఈ విషయాలపై ఏకగ్రీవ తీర్మానం చేసి ఆ విషయాలను సమాచార నిమిత్తం రాష్ట్ర అధ్యక్షుడు నివేదించినట్లు సంఘం యం.డి.అబ్దుల్ హకీమ్ వివరించారు.ఈ సమావేశంలో సంఘం వ్యవస్థాపకులు మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.హరినాధ్‌బాబు,మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె.ఖాజా,ముఖ్య సలహాదారులు ఎస్‌కె.నయామ్, ఎం.బాబురావు ,గౌరి రాజు,రాములు,ప్రత్యేక ఆహ్వానితులు జి.విద్యాసాగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తేజావత్ పంతులు,అసోసియేటెడ్ అధ్యక్షులు కె.సుస్వేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వై.వీరారెడ్డి, జిల్లా కోశాధికారి సయ్యద్ యాకుబ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో-కన్వీనర్స్ కొంగ శేఖర్, మహమ్మద్ రఫీయుద్దీన్, ఎండి.ఉస్మాన్, పట్టణ అధ్యక్షుడు అబ్బురాములు,కార్యదర్శి సిహెచ్ నరసింహ,తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఎండి.రఫీ, తిరుపతయ్య, ఎం.రమేష్, శ్రీను, జానిమియా తదితరులు పాల్గొన్నారు.






## ఖమ్మం గౌడ హాస్టల్ సందర్శన

కార్పొరేషన్,మార్చి10,ప్రభాతవార్త:- ఖమ్మం నగరంలో గౌడ హాస్టల్‌కు సంబంధించిన స్థలం చుట్టూ బేస్ మట్టం నిర్మాణము చేపట్టడం జరుగుతుంది.ఈ హాస్టల్ యొక్క స్థలాన్ని సందర్శించిన వారిలో అమరగాని వెంకన్న గౌడ్,వడ్డెబోయిన నరసింహారావుగౌడ్, గుడిద శ్రీనివాస్ గౌడ్, గునుగంట వాసు గౌడ్, రామారావు తదితరులు రావడం జరిగింది. వీరితో పాటు అశోక్ గౌడ్, శంకర్ గౌడ్‌లు,డా॥ బోలికొండ శ్రీనివాస్ గౌడ్, కుమిలి శ్రీనివాసరావు గౌడ్ సందర్శించారు.

## లావా కవితా పుస్తకం ఆవిష్కరణ

ఖమ్మం కల్చరల్, మార్చి10, ప్రభాతవార్త:-



యలగందుల దేవయ్యచే రచించబడిన లావా వచన కవిత పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఆదివారం గుర్రం జాషువా సాహితి సంస్థ అధ్యక్షుడు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన ఐఎంఏ హాల్లో పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు పోటు రంగారావు మాట్లాడుతూ కవులు అనదికార శాసన కర్తలని, ప్రజల ఆలోచనలకు దిక్సూచి లాంటి వారని అన్నారు. చక్కని కవితలతో చైతన్యాన్ని రగిలించిన దేవయ్య అభినందనీయమని ఆయన అన్నారు.టిపిటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వి.మనోహర్‌రాజు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో అపసవ్య దోరణులను సరిచేయడానికి దేవయ్య లాంటి ప్రగతిశీల భావాలు కలిగిన ఉపాధ్యాయులు సమాజానికి ఎంత అవసరం అన్నారు.పుస్తకాన్ని సమీక్షిస్తూ పోతగాని సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను ఎత్తిచూపుతూ స్ఫూర్తిని నింపిన అద్భుతమైన కవితలను అందించారని పేర్కొన్నారు.తొలి పుస్తకాన్ని రచయిత దేవయ్య తమ కుమార్తెకు అందించారు.ఈ కార్యక్రమంలో భువన విజయం వంకాయలపాటి చంద్రశేఖర్,మెదగాని శేషగిరి,కన్నెగంటి వెంకటయ్య రాణా ప్రతాప్,పరంజ్యోతి,ఇబ్రహీం నిర్గున్,మనోరమ పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడుకోవాలి

-మంత్రి తుమ్మల

కార్పొరేషన్,మార్చి10, ప్రభాతవార్త:- ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉన్నాయని కావున ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ఆదేశించారు.ఖమ్మం నగర ప్రజలకు తాగునీటి కోసం పాలేరు జలాశయం నుండి 5క్యూసెక్కుల నీటిని అధికారులను ఆదేశించి సప్లయి చేయించినారు.ప్రస్తుతం ఈ నీటిని దానవాయిగూడెం,మున్నేటి రిజర్వాయర్,లకారంఫిల్టర్‌బెడ్స్‌కు చేర్పించి రెండు రోజుల్లో నగరం మొత్తం అన్ని ఏరియాలకు మంచినీటి సప్లయ చేయించినారు.వేసవి కాలం దృష్ట్యా ప్రతి 15రోజులకు సమావేశం కావాలని ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానిక 44వ డివిజన్‌లో పాత రైతు మార్కెట్ ఏరియా నందు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఫ్లెక్సీప్రతిమకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాలేపు విజయ వెంకట రమణ గార్ల సారధ్యంలో పాలాభిషేకం చేసి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ జాని,ఖలీల్,నతీష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రావ్,షకీల్,కోటి,రమేష్,స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.




మణుగూరు
మణుగూరు క్రైం
పినపాక
అశ్వాపురం
కరకగూడెం

# సీఎం సభకు ట్రాఫిక్ ఆంక్షలు

## -మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్


*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 :* నేడు మణుగూరులో సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యే ప్రజాదీవెన సభ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ తెలిపారు. ఏడూళ్ల బయ్యారం, కరకగూడెం నుండి వచ్చే వాహనాలు మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పక్క నుండి రోడ్డు మార్గం గుండా పార్కింగ్‌లోనికి వచ్చి ప్రజలు సభా స్థలికి రావాలని అన్నారు. అశ్వాపురం వైపు నుండి పెద్ద వాహనాల్లో వచ్చే ప్రజలు తమ వాహనాలను మణుగూరు ఫారెస్టు ఆవరణలో పార్కింగ్ చేసుకోవాలని, చిన్న వాహనాల్లో వచ్చే ప్రజలు తమ వాహనాలను డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆసుపత్రి ఎదురుగా నుండి డైవర్షన్ రోడ్డు ద్వారా సభ స్థలికి చేరుకోవచ్చు అన్నారు.



అదేవిధంగా ఆటోలు, ద్విచక్రవాహనాల్లో వచ్చే ప్రజలు హనుమాన్ టెంపుల్ దగ్గర నుండి పీవీ కాలనీ క్రాస్ రోడ్డు గుండా సమ్మక్క సారక్క నగర్ నుండి పార్కింగ్ వైపుకు రావాల్సి ఉంటుందన్నారు. సభకు వచ్చే వాహనాలు కాకుండా తోగ్గూడెం క్రాస్ రోడ్డు నుండి రైల్వే స్టేషన్, జీఎం ఆఫీసు మీదుగా బైపాస్ నుండి ఏడూళ్ల బయ్యారం వైపు దారి మళ్లించినట్లు తెలిపారు. ప్రజలంతా ట్రాఫిక్ ఆంక్షలు పాటించి సీఎం ప్రజాదీవెన సభ సజావుగా జరిగే సహకరించాలని ఆయన తెలిపారు.

## వాస్తుసిద్ధాంతి డాక్టరేట్ పదిరావూరికి అరుదైన గౌరవం

*అశ్వాపురం,మార్చి10,ప్రభాతవార్త.*




మండలపరిధిలోని మొండి కుంటకు చెందిన వాస్తుసిద్ధాంతి డాక్టరేట్ పదిరావూరి శ్రీనివాసాచారికి మరో అరుదైన గౌరవం దక్కింది. ఇప్పటికే గృహ వ్యాపార జ్యోతిష్యం నక్షత్ర వాస్తు రంగాలలో వాస్తుసామ్రాట్, సనాతన ధర్మం వైదిక జ్యోతిష్యంలో ప్రావీణ్యం కనబరిచినందుకు దైవాంగ రత్న జ్యోతిష్య చక్ర అవార్డు,జ్యోతిష్య జ్ఞాన రత్న అవార్డులు పొంది అంతర్జాతీయ జ్యోతిష్య ఫెడరేషన్ సభ్యుడిగా తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛైర్‌పర్సన్‌గా రాణిస్తున్న ఆయనకు ఈ నెల 23నుండి 26వరకు అంతర్జాతీయ జ్యోతిష ఫెడరేషన్ ఆధ్వర్యంలో దుబాయ్ దేశంలో నిర్వహించనున్న 2024సంవత్సర ఇంటర్నేషనల్ సమ్మిట్ ఎక్జిక్యూటివ్ అవార్డుల ప్రధానోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరు కావాలని ప్రత్యేక ఆహ్వానం అందజేసింది.దీంతో పదిరావూరి కుటుంబసభ్యులు బంధువులు స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**పదిరావూరికి అభినందనల వెల్లువ :** వాస్తు జ్యోతిష్యంలో అంతర్జాతీయ గుర్తింపుపొందిన పదిరావూరి శ్రీనివాసాచారికి మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి మొండికుంట మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి మేడవరపు సుధీర్ ఎంపీటీసీ కమటం నరేష్ స్నేహితులు తునికేసి సురేందర్‌రెడ్డి కమటం వెంకన్న తూము సత్యనారాయణ కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి రెడ్డి మహేష్ అభినందనలు తెలిపారు.

## ప్రజాదీవెన సభకు ఉద్యమకారులు నిరుద్యోగులు అధికసంఖ్యలో హాజరుకావాలి

*అశ్వాపురం,మార్చి10,ప్రభాతవార్త.*

నేడు మణుగూరులో నిర్వహించే ప్రజాదీవెన సభకు ఉద్యమకారులు నిరుద్యోగులు ప్రజలు అధికసంఖ్యలో హాజరుకావాలని టీజేఎస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన టీజేఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో పగడాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 100రోజులలో ఆరు గ్యారెంటీల అమలుకు కార్యాచరణ సిద్ధం చేసిందని,గత పాలకుల నియంతృత్వ దోపిడీ ప్రగతిభవన్ గడీలను బద్దలుకొట్టి ప్రజాప్రభుత్వంగా నిరూపించిందని,నిరుద్యోగులకు టీఎస్‌పీఎస్‌సీ ద్వారా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిందని,ఉద్యమకారులకు 250గజాల ఇంటిస్థలాన్ని ప్రకటించిందని ప్రజాసమస్యల మీద గళం వినిపించే హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ధర్నాచౌక్‌ను ప్రజలకు అంకితం చేసిందని,ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి అవకాశం కల్పించిందని అన్నారు.ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి మండల కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్ బూర్గంపాడు మండల అధ్యక్షుడు మూల నాగిరెడ్డి గూడూరు శ్రీనివాసరెడ్డి బుర్రి యాకయ్య రవి మధు పుల్లయ్య రాజయ్య ఉపేందర్ బన్ను శివ తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి కొరత లేకుండా చర్యలు

### రోడ్డు ఆక్రమించిన దుకాణాదారులపై చర్యలు

### ఎంపిఓ వెంకటేశ్వరరావు

*పినపాక, మార్చి 10, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం ఆయన పర్యటించి స్థానిక ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని స్థానిక పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్రతిరోజు తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ షెడ్‌కు తరలించి కంపోస్టును తయారు చేయాలన్నారు. ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో రోడ్డు కొలత నిబంధన మేరకు రోడ్డు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసిన వారిపై జరిమానా వేశారు. ప్రయాణీకులకు, వాహనాలకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ఆదినారాయణ, సాంబశివరావు, జైపాల్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా వైద్యశిబిరం

*అశ్వాపురం,మార్చి10,ప్రభాతవార్త.*



పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ (పీఎస్ఆర్)ఆధ్వర్యంలో భద్రాచలం కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతమైంది.శిబిరంలో సుమారు 400మంది రోగులకు బిపి షుగర్ ఇసిజి పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు.వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినందుకు కిమ్స్ యాజమాన్యాన్ని మండల ప్రజలు అభినందించారు.ఈ శిబిరంలో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ భీమ్‌రెడ్డి బాబురెడ్డి చావా రామకృష్ణ వైద్యబృందం మార్కెటింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాదీవెన సభను విజయవంతం చేయండి

### కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం

*పినపాక, మార్చి 10, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పినపాక నియోజకవర్గ పర్యటనను విజయవంతంచేయాలని మండల ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు పార్టీ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో ప్రజాదీవెన సభపై పత్రికా ప్రకటన విడుదల చేశారు. నేడు మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కాలేజీ ప్రాంగణంలో జరిగే ప్రజాదీవెన సభకు వేలాది మంది తరలి రావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతిపేదకు ఉచితంగా ఇల్లు ఇచ్చేలా ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టనున్న ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాన్ని ప్రారంభిస్తారని ఆయన అన్నారు. మండల ప్రజలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*పినపాక, మార్చి 10, ప్రభాతవార్త*



మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామానికి చెందిన పొదెం రాజు (60) అనారోగ్యంతో శనివారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిటిసి చింతపంటి సత్యం మృతుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అంత్యక్రియలకు నిమిత్తం ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. కల్తీ లక్ష్మయ్య, బూరిక నరేష్, గెద ఆదిరెడ్డి, వేముల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యతకు ప్రాముఖ్యత

### -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 :*



చేతి వృత్తుల ఉత్పత్తుల్లో వృత్తి నైపుణ్యతకు ప్రాముఖ్యత ఇవ్వాలని అప్పుడే మార్కెటింగ్ ఉంటుందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ సీఈఆర్ క్లబ్‌లో జనపనార బ్యాగులు శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నైపుణ్యతతోపాటు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. తొలుత జీఎం దంపతులను ఘనంగా సన్మానించారు. డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, ట్రైనర్ పద్మావతి, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, లేడీస్ క్లబ్ సభ్యులు రమా, కవిత, అరుణ, లక్ష్మీ, జమీలా, షాకీరా, సంధ్య, శోభ, మాధవి, లక్ష్మీ, కనకలక్ష్మీ, ఉమా, సృజల, వనిత, జుబేదా, కుమారి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠశాల 'అమ్మ ఒడిలాంటిది'

**-మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థికి పాఠశాల అమ్మ ఒడిలాంటిదని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్, మార్గదర్శిని గ్రూప్ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. కోర్టు ఏరియా బ్రాంచిలో ఆదివారం పది విద్యార్థులకు తొమ్మిదోతరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు పార్టీకి ముఖ్యఅతిథిగా ఛైర్మెన్ హాజరయ్యారు. ముందుగా ఛైర్మెన్‌తోపాటు





పాఠశాల డైరెక్టర్లు యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ, వార్డు కౌన్సిలర్ నవీన్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నర్సరీ నుంచి పదో తరగతి వరకు 13ఏళ్లపాటు విద్యార్థులు పాఠశాలల్లోనే 60శాతం విద్యను పూర్తి చేస్తారన్నారు. ఈ సమయంలో విద్యార్థులు ఇంటి వద్ద తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయుల సంరక్షణలోనే ఎక్కువ సమయాన్ని గడుపుతారని పేర్కొన్నారు. 13 ఏళ్లపాటు చదివిన చదువుకు 10ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించినప్పుడే సార్ధకత ఏర్పడుతుందని తెలిపారు. విద్యార్థులు పాఠశాలను వీడి వెళ్లడం ఒకింత బాధగా ఉన్న భవిష్యత్తులో తమ పిల్లలు భవిష్యత్తు బాగుండాలని మరోవైపు ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువుల్లో రాణించాలని ఆ చదువుకు క్రమశిక్షణ తోడైనప్పుడే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. నేటి



సమాజంలో గొప్ప స్థానాల్లో ఉన్న వారంతా అట్టడుగుస్థాయి నుంచి వచ్చిన వారేనని పలువురి జీవితాలను ఉదాహరించారు. పాఠశాల ప్రారంభించి 28వసంతాలు పూర్తికావస్తుందని నేటికి పాతవాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నిత్యవిద్యార్థిగానే ఉందని తెలిపారు. పది ఫలితాలు అంటే నేటికీ అందరూ మార్గదర్శిని ఫలితాలపై ఆసక్తిగా ఎదురు చూస్తారని స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఏ రోజు తల్లిదండ్రుల నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ వస్తున్నామన్నారు. మరో వారం రోజుల్లో పదోతరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనల మేరకు



ప్రతి సబ్జెక్టులోనూ అత్యుత్తమ మార్కులు సాధించేలా కృషి చేయాలన్నారు. 13 ఏళ్ల కష్టం మూడు గంటల పరీక్ష సమయం నిర్ధారిస్తుందని అటువంటి పరీక్షా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ప్రశ్నను తప్పని సరిగా అటెంప్ట్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫేర్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెడల్స్‌ను ప్రోత్సాహకంగా బహుకరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఒఖిళ్లేజు వెంకన్న, భగవాన్ దాస్, కె.శ్రీనివాస్‌రావు, సతీశ్, కంది గోపి, కోటేశ్వర్‌రావు, రాము, అజిత్, వీరన్న, రమేశ్, చిరంజీవి, వెంకట్, ఆనంద్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

ఇల్లెందు, ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఇల్లెందు మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని అటు వంటి గ్రామాలలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా అన్ని మౌళిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పేదోడి కష్టాలను కడతేర్చేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేద, మధ్య తరగతి



ప్రజల ఆర్థిక స్థితిగతులను గుర్తెరిగి సోనియాగాంధీ ప్రకటించిన ఆరుగ్యారెంటీల అమలుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుచేస్తున్నారని అన్నారు. ప్రతి పేదవాడి మోములో చిరునవ్వే లక్ష్యంగా పథకాల అమలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరుగ్యారెంటీలతో లబ్ధిపొందుతారని అర్హులైనా ఎంపికకాని వారు స్థానిక మండల కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి వెళ్లి కలవాలని సూచించారు. పేదోడి సొంతింటి కలను నిజం చేసే గృహలక్ష్మి పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆరుగ్యారెంటీలలో భాగంగా నేడు మణుగూరులో 5వ గ్యారెంటీని ప్రారంభించబోతున్నారని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాల అమలుతో ప్రతి ఇంటికి ఆరుగ్యారెంటీల అమలు జరుగుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు సంబందించి పూర్తి నాణ్యత పాటించాలని నిర్దేశించిన సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి జీఎంను సన్మానించిన అధికారులు

ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రభాతవార్త10: 2023-24 వార్షిక నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ఇల్లందు ఏరియా 23 రోజులు ముందుగానే సాధించటంలో ఏరియా జీఎం జాన్ ఆనంద్ చేసినకృషికిని గుర్తించిన అధికారులు ఆదివారం ఆయనను జీఎం కార్యాలయంలో ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగ వారుమ మట్లాడుతూ, అదికారులు, యూనియన్ నాయకులను అభినందిస్తు, ఈలక్ష్యసాధనకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు ఏరియాకు 40లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కేటాయించగ ఈ లక్ష్యాన్ని23 మూడు రోజులు ముందుగానే సాధించామన్నారు. ఇతర



ఏరియాలతో పోల్చీతే ఇల్లందు 112 శాతం ఉత్పత్తితో ముందు వరసలో ఉందన్నారు .భవిష్యత్తులోమరిన్ని విజయాలు సాదించాలని ఇందుకు కార్మికులు, అదికారులు, యూనియన్ నాయకులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కార్మికులు యునియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త



## సావిత్రిబాయి పూలే ఆశయాలను సాదిద్దాం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి జె.గణేశ్ కోరారు. ఆదివారం సావిత్రిబాయి పూలే 125వ వర్ధంతిని పురస్కరించికుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలో కులమాతాలకు తావులేకుండా ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఆమె చేసిన పోరాటం మరువలేనిదన్నారు. లింగవివక్ష లేకుండా స్త్రీ,పురుషులు సమానంగా విద్యను అభ్యసించాలనే ఆమె ఆశయంతోనే నేటి మహిళలు విద్యా, ఉపాధిరంగాల్లో దూసుకెళ్తున్నారని తెలిపారు. తాను నమ్ముకున్న సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొందని ఐనప్పటికీ ఏమాత్రం వెనకడుగు వేయలేదని అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు నరేశ్, సాయి, సిద్దు, నరేశ్, సంతోశ్, వీరబాబు పాల్గొన్నారు.

## బోయితండాలో సమస్యలను పరిష్కరించాలి



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త: బోయితండా గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్(ప్రజాపంథా) సబ్‌డివిజన్ నాయకులు ఇస్లావత్ కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. ఆదివారం గ్రామంలో పంచాయతీ రహదారి ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేను కలిసి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, ఆనకట్ట చెరువుకు రహదారిని నిర్మించాలని విన్నవించారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టుకు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి :ఇఫ్టూ

ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రభాతవార్త10: సింగరేణిలో గత 30 సంవత్సరాలుగా 30వేల మంది కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని వేతనంతో వెట్టిచాకిరీ చేస్తున్నారని వీరికి కనీస వేతనంఅమలు జరిగేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఇఫ్టూ అనుబంధం కాంట్రాక్టు కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్‌షావలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ, నేడు జిల్లా పర్యటనలో భాగంగ భద్రచలం విచ్చేస్తున్న ముఖ్యమంతి రేవంత్‌రేడ్డినితాము కలిసి కాంట్రాక్టు కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ ముఖ్యమంత్రి హయంలోనైనసింగరేణి కాంట్రాక్టుకు కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాయకుడు కాదు - సేవకుడు

## మీ ఎమ్మెల్యే మీ ఇంటికి అంటూ గడప గడపకు



చంద్రుగొండ(అన్నపురెడ్డిపల్లి,) ప్రభాతవార్త

నియోజక వర్గానికి ఎమ్మెల్యే అయినా సామాన్య మండల నాయకునిగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగాపలకరిస్తూ, ఆహ్వానించిన ప్రతి ఇంటికి వెళ్ళి వారి సమస్యలను ఓపికగా విని నేనున్నాని అభయమిస్తూ నాయకునిలా కాక సేవకునిలా సేవలందిస్తున్న జారే ఆదినారాయణను చూసి ఇటువంటి నాయకుడు కదామనకు కావల్సింది అని మండల ప్రజలు కొనియాడుతున్నారు. ఆదివారం మండలంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పలువురు లబ్దిదారుల ఇళ్ళకు ఆయన స్వయంగా వెళ్ళి అందించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. మండల వ్యాప్తంగా 2 షాదీ ముబారక్, 12 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందించారు. గతంలో ఏ సమస్యవచ్చినా, ఏ ప్రభుత్వ పధకాలు పొందాలన్నా కార్యాలయాలచుట్టూ తిరిగి పని అవ్వక ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉండేది. కాని ప్రసు _తం శాసన సభ్యునిగా ఉన్న జారే ఆదినారాయణ సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను సానుకూలంగా వింటూ, పరిష్కార దిశగా ఆలోచిస్తూ ప్రభుత్వ పధకాలను స్వయంగా వారి ఇంటికే వెళ్ళి లబ్దిదారులకు అందిస్తూప్రజల మన్ననలను పొందుతున్నారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా తన క్యాంపు కార్యాలయంలోసంప్రదించిన వెంటనే స్పందించి ప్రభుత్వం నుండి ఎల్.ఓ.సి లను బాధిత కుటుంబాలకు అండగా నిలబడుతున్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జారే వెంట తహశీల్దార్ జగదీశ్వరప్రసాద్, ఎంపిడిఓ మహాలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, స్థానిక నాయకులు పర్సా వెంకటేశ్వరరావు, వేముల రమణ, నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## మామిడికి ఫ్రూట్ కవర్‌తో లాభాలు





దమ్మపేట, మార్చి 10 ప్రభాతవార్త:

మామిడి పంటకు కొత్తగా రూపొందించిన ఫ్రూట్ కవర్‌తో పలు లాభాలు ఉన్నాయని ఉద్యాన శాఖ అధికారి సందీప్ వివరించారు. అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ తదితర మండలాల్లో మామిడి తోటలు సాగులో ఉండగా ప్రస్తుతం పూత మరియు పిందె(గోలికాయ సైజులో) ఉన్నాయని అన్నారు. ఇట్టి పిందె సైజులో ఉన్న కాయలను చీడ పీడల నుండి పురుగు మందుల అవశేషాల నుండి కాపాడుకోవడానికి ఫ్రూట్ టెక్ సంస్థ ద్వారా తయారు చేయబడిన మామిడి ఫ్రూట్ కవర్స్‌ను పిందెలకు తొడగడం వలన మంచి లాభాలు ఉన్నాయని అన్నారు. పండు ఈగ మరియు రావి మంగు రాకుండా కాయ నాణ్యంగా ఉంటుందని, సాధారణ పండు కంటే మార్కెట్‌లో అధిక ధర లభిస్తుందని, పురుగు మందుల అవశేషాలు ఉండవని, కాయ బరువు పెరుగుతుందని పేర్కొన్నారు. ఇట్టి కవర్స్‌ను ఉద్యాన శాఖ 50శాతం రాయతీతో రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 7997725148 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## అమ్మవార్ల ఆలయాల్లో భక్తుల కోలాహలం




అశ్వారావుపేట అర్బన్, మార్చి 10 ప్రభాతవార్త:

మండలంలోని పలు అమ్మవార్ల దేవాలయాలలో భక్తుల సందడి నెలకొంది. మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ఉదయం నుండి అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకొని పూజలు చేశారు. పలు ప్రాంతాల నుండి భక్తులు వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదే విధంగా మండల సరిహద్దు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ గుబ్బలమంగమ్మ తల్లి దేవాలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. మండలంతో పాటు కుక్కునూరు, వేలేరుపాడు, దమ్మపేట, జంగారెడ్డిగూడెం, విజయవాడ, ఏలూరు తదితర ప్రాంతాల నుండి భక్తులు పలు వాహనాల్లో వచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. భక్తుల రాకతో అటవీ ప్రాంతం కిక్కిరిసి పోయింది. అమ్మవారికి పూజలు చేసి మొక్కబడులు చెల్లించుకున్నారు.



## తెలుగు సాహితి సదస్సులో పేట కవులు



అశ్వారావుపేట రూరల్, మార్చి 10 ప్రభాతవార్త:

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా 30 వార్షికోత్సవం సందర్భంగా కాకినాడలోని దంటు కళాక్షేత్రంలో జరుగుతున్న అఖిల భారత సాహితి సదస్సులకు అశ్వారావుపేట కవులు హాజరయ్యారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన కవి, రచయిత, సాహితి విశ్లేషకులు సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు కాళికాంబ సప్తశతి ప్రకృతి తత్వంపై పత్రం సమర్పించారు. అంతర్జాతీయంగా పలు దేశాలు నుంచి వచ్చిన కవులుచే నిర్వహించిన కవి సమ్మేళనంలో స్థానిక సామాజిక మాద్యమిక కవి, విశ్లేషకులు మడిపల్లి వెంకటేశ్వరరావు కవితా గానం ఏశారు.

## ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, మార్చి 10 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం ప్రజల వద్ద నుండి పలు ఫిర్యాదులపై దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని ఎమ్మెలే ్య స్వగ్రామం గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతీ రోజు ప్రజాపాలనలో భాగంగా ఉదయం 6గంటల నుండి 9గంటల వరకూ నియోజకవర్గ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తూ, పరిష్కారం కోసం వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నారు. ఆదివారం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఈ ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే జారెకు పలు సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## నేడు శ్రీ అభయాంజనేయ స్వామి ప్రధమ వర్షికోత్సవం

దమ్మపేట,ఏజెన్సీ,మార్చి.10,

మండలంలోని ముష్టిబండ చెరువు కట్టపై వేంచెసి ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి ప్రధమ వార్షికోత్సవం సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి వారు తెలియచెశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిచనున్నారు. సాయత్రం 6 గం;లకు హనుమాన్ చాలీసా ఏర్పాటుచేశారు. మండల పరిదిలోని ప్రజలు, భక్తులు భజన కార్యక్రమంలో పాల్గోని స్వామి వారి తీర్ధప్రసాదాలు స్వికరించలని కోరారు.

## ఇన్‌కం టాక్స్70 లక్షల రిటర్న్స్ ఆలస్యమైనందుకే "

### - జిసిసి మేనేజర్ నర్సింహారావు



దమ్మపేట రూరల్ ,మార్చి 10 ప్రభాతవార్త :

ఇన్‌కం టాక్స్ ద్వారా రావాల్సిన రిటర్న్స్ 70 లక్షల రూపాయలు సమయానికి రానందునే రొటేషన్ నిలిచిపోయిందని, యధావిధిగా మరలా పిల్లింగ్ స్టేషన్ వినియోగదారులకు అందుబాటులో ఉందని గిరిజన కోపరేటివ్ మేనేజర్ సుగ్గల నర్సింహారావు ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. ఆదివారం వార్తా దినపత్రికలో ప్రచురితమైన" నిరుపయోగంగా గిరిజన ఫిల్లింగ్ స్టేషన్ " కధనానికి స్పందించారు. నిత్యం ప్రజా సమస్యలను నిర్వాహకులకు, అధికారులకు చేరవేయడంలో ముందంజలో ఉండే వార్త దిన పత్రికను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా మూడు రోజుల పాటు బ్యాంక్ లు సెలవుదినాలుగా ప్రకటించడంతో విక్రయించిన నగదు బ్యాంక్‌లో ఉండి పోయిందని, దానికి తోడుగా ఐటి రిటర్న్స్ రావాల్సిన 70 లక్షల రూపాయలు నిలిచిపోవడంతో కాస్తంత రొటేషన్ ఆలస్యమైన మాట వాస్తవం అన్నారు. ఐనప్పటికీ బారత్‌పెట్రోలు బంక్ వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీంతోపాటుగా వచ్చే ఏప్రియల్ నుండి స్కానర్ సౌకర్యంతో పాటుగా సంస్థ ద్వారా నేరుగా ఫోన్‌పే, డిజిటల్ పై సౌకర్యాలను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. క్వాలిటీ, క్వాంటిటికి మారుపేరుగా ఉన్న గిరిజన ఫిల్లింగ్ స్టేషన్ లో ఎటువంటి స్వార్ధ ప్రయోజనాలు గానీ, అవకతవకలు జరగవని ఈ సందర్భంగా వినియోగదారులకు భరోసా కల్పించారు.

## ప్రభుత్వం రజక కులస్థులను గుర్తించాలి



అశ్వారావుపేట రూరల్, మార్చి 10 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజక కులస్థులను గుర్తించి ప్రతీ గ్రామంలో రజక సహకార సంఘాలు నెలకొల్పాలని సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముదిగొండ రాంబాబు, చిటికెన ముసలయ్యలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయా వరణలో రజక సహకార సంఘాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 10లక్షలకు పైగా రజకులు నేటికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రజకులును గుర్తించి ప్రతీ గ్రామంలో, పట్టణంలో సొసైటీలను ఏర్పాటు చేసుకున్న వారందరికి బిసి కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలని, రజకులపై జరుగుతున్న దాడులను, వివక్షతను అరికట్టే ప్రత్యేక రక్షణ చట్టం అందించాలని కోరారు. మోడ్రన్ దోబిగాట్ల నిర్మాణానికి జిల్లాకు రూ.10కోట్లు, ఉపాధి నిమిత్తం రూ.10లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ళు, స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ బుక్కూరి బుచ్చిబాబు, అల్లాడి ఆదినారాయణ, రామ్ సాయి, తలుపుల నాగేశ్వరరావు, అల్లాడి నారాయణ, గుమ్మడి అప్పన్న, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వనం వారి కిష్టాపురం బీటీ రోడ్డుకి శంఖుస్థాపన



***ముదిగొండ,మార్చి 10, ప్రభాతవార్త :***

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క తన పర్యటనలో భాగంగా మండల పరిధిలో వనంవారికి కిష్టాపురం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రూ. 39లక్షల వ్యయంతో వనంవారికి కిష్టాపురం నుండి సువర్ణాపురం, ముత్తారం నుండి వల్లాపురం, గోకినేపల్లి, చిరుమర్రి, వెంకటాపురం, లింకు రహదారులకు బీటీ రోడ్డు నిర్మాణం కొరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం లాంఛనీయంగా శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 3నెలల కాలంలో ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసే ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. రానున్న కాలంలో ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వంగా ప్రజా సమస్యలను పరిష్కరించే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సోమవారం భద్రాచలంలో జరిగే ప్రజా దీవెన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా అందజేస్తామన్నారు. ఈ నెల 12న హైదరాబాదులో నిర్వహించే సభలో డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి మహిళల ఆర్థిక అభివృద్ధికి అండగా నిలబడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ఆర్డీవో జి గణేష్, ఆర్ఎన్బిఎస్ఈ శ్యాంప్రసాద్, పంచాయితీ రాజ్ శాఖ ఎస్ఈ చంద్రమౌళేశ్వరరావు, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుఫాకుల యలగొండ స్వామి, ముత్తారం ఎంపీటీసీ సభ్యురాలు దమ్మాలపాటి సరస్వతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల అజయ్, పణతి పాపారావు, డి మార్క్స్ వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# చిరుమరి స్కూల్‌ను సందర్శించిన పాపారావు



***ముదిగొండ,మార్చి 10, ప్రభాతవార్త :***

చిరుమర్రి ఖమ్మం జిల్లా తెలంగాణ ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు ఆదివారం సందర్శించారు. చిరుమర్రి పాఠశాలలో ఓపెన్ స్కూల్, 10వ తరగతి, ఇంటర్మీడియట్, అభ్యాసకులతో మాట్లాడడం జరిగింది. తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు శాతం, పుస్తకముల పంపిణీ, అభ్యాసకుల అసైన్‌మెంట్ నోట్స్‌లు, ఓపెన్ స్కూల్ రికార్డులు మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా మద్దినేని పాపారావు ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ.... విద్యార్థులందరూ తప్పకుండా 30పీసీపీ క్లాసులకు హాజరు కావాలని, ఇంటి దగ్గర పుస్తకములు చదువుకొని వచ్చి కౌన్సిలర్లతో తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు. ఓపెన్ స్కూల్‌లో అభ్యసించిన అభ్యాసకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వం వారు ఓపెన్ స్కూట్ విధానం ద్వారా ఉన్నత చదువులు చదివే అవకాశం, అదే విధంగా ఉద్యోగ, ఉపాధి కల్పనకు ఉపయోగపడే విధంగా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా గతంలో ఎంతో మంది, ఉద్యోగ అవకాశాలు పొందారని, విద్యార్థులు మంచిగా, ఇంటి దగ్గర కష్టపడి చదవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్వీ కె ప్రసాద్, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎస్‌కె నాజర్, కౌన్సిలర్స్ రమేష్, నవాబు, కామేశ్వరరావు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్

***లక్ష్మీదేవిపల్లి, మార్చి 10 - ప్రభాతవార్త:***

ఆదివారం మద్యాహ్నం సమయంలో సీఎం బందోబస్తుకు వెళ్తున్న చుంచుపల్లి ఎస్సై జి.ప్రవీన్‌కుమార్ వెళ్లే క్రమంలో పాల్వంచ నవభారత్ కేవస్ఆర్ పెట్రోల్ బంక్ ఎదురుగా అతివేగంతో గుర్తు తెలియని కారు రోడ్డుపై విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. కారు బోల్తా పడి








స్తంభం విరిగి రోడ్డు మీద పడగా ట్రాఫిక్ మొత్తం జామైంది. ప్రయాణీకులకు ఇబ్బంది కలుగగా అదే దారిలో సీఎం బందోబస్తుకు వెల్తున్న చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్ వెంటనే దిగి వెళ్లి కారు ప్రమాదానికి గురి అయిన వ్యక్తులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి రోడ్డుపై పడి ఉన్న స్తంభాన్ని స్థానికుల సహకారంతో తీసివేసి వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూశారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ దగ్గరుండి ట్రాఫిక్ మొత్తం క్లియర్ చేశారు. పట్టణ దారులు, వాహనదారులు చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్‌ను అభినందించారు.



### మాజీ మంత్రి బలరాం నాయక్‌కు
## టిక్కెట్ కేటాయించడం పట్ల హర్షం

***కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:***

మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వర్గం మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో పోటీ చేసేందుకు టికెట్ కేటాయించడం పట్ల కామేపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. టికెట్ కేటాయించినందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. బలరాం నాయక్ విజయం కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ కొర్రద్వాలి, మహిళా సంఘం నాయకురాలు ఎన్నమాల సుశీల, కాంగ్రెస్ నాయకులు కొర్ర రాములు, కాళంగి చలమయ్య, యన్నమాల డానియల్, బండి నర్సింహారావు, అజ్మీర పాపియా తదితరులు ఈ సందర్భంగా ఆదివారం పేర్కొన్నారు.

### బలరాంనాయక్‌ని కలిసిన
## యూత్ కాంగ్రెస్ నాయకులు

***బూర్గంపహాడ్, ప్రభాతవార్త :***



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో భద్రాచలంలో జరుగుతున్న ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను రెడ్ల సత్రంలో ఆదివారం మర్యాదపూర్వకంగా యూత్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. బలరాంను కలిసిన వారిలో నిమ్మల హరీష్‌యాదవ్, కన్నెబోయిన సారధి తదితరులు ఉన్నారు.




# స్నానాల లక్ష్మీపురం జాతరలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పర్యవేక్షణ



***వైరా,మార్చి10,ప్రభాతవార్త:***

స్నానాల లక్ష్మీపురం జాతరలో వైరా ఎమ్మెల్యే రాములునాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పర్యటించి చిరు వ్యాపారులను జాతర ఎలా జరిగింది వ్యాపారులకు ఎలాంటి ఆదాయం వచ్చిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిఠాయి దుకాణానికి వెళ్లి కొనుగోలు చేసి మ్యూజికల్ నైట్ పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, దొడానడ పుల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ పాల్గొన్నారు.

## సిపిఎం నిరసనను విజయవంతం చేయండి: సుంకర సుధాకర్

***వైరా,మార్చి10,ప్రభాతవార్త:***



సిపిఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నేడు వైరా మున్సిపాలిటీ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో ఇంటి పన్నులను భారీగా పెంచ డాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వరనయంలో ఫిబ్రవరి28న మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్నట్లు, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కమీషనర్ వేణు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు వైరా మున్సిపాలిటీ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీను యాదవ్‌కు యంగ్ డైనమిక్ లీడర్ అవార్డు

***కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:***

మద్దులపల్లి గ్రామానికి చెందిన జాలే శ్రీను యాదవ్ సేవలకు గుర్తింపుగా మెగా ఎంటర్‌ప్రైజెస్ గోల్డెన్ అచీవ్‌మెంట్, యంగ్ లీడర్‌కు ఎమర్జింగ్ యంగ్ పొలిటికల్ లీడర్ ఆఫ్ బీజేపీ అవార్డు లభించింది. బిర్లా సైన్స్ మ్యూజియంలో శిరీషరెడ్డి ఆధ్వర్యంలో జి తెలుగు గుసగుసలు సీరియల్ ముంతాజ్ శేషు, జయమ్మ మాతాజీ జైరాబాద్ బలగం సినిమా యాక్టర్ సంజుగౌడ్ నీల్ రుదేవ్ ప్రొడక్షన్ హెమ కుమార్‌రెడ్డి, వి జోడి సెక్షన్ మాస్టర్ అను, తెలంగాణ ఫిలిం ఛాంబర్ రామకృష్ణ గౌడ్ శుభోద యం సుబ్బారావు, రాజశేఖర్ మన ఊరు సినిమా హీరో పులివెందల మహేష్ తదితరులు ఈ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రశ్నించే గొంతు జాలే శ్రీను యాదవ్ బాధ్యతలకు అండగా అభాగ్యులకు నీడగా కమలం జెండా నీడలో ప్రజా పోరాటాల బాటలో పయనిస్తూ బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుకైన నాయకుడిగా రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు గుర్తింపు పొందిన శ్రీను యాదవ్ నాయకుని భుజాన మోసుకొని పోయే కార్యక్ర మాలను చూశాం.... చూస్తున్నాం... కానీ తనే కార్యకర్తలను తన భుజాన మోస్తూ అన్యా యం ఎక్కడ జరుగుతుందో అక్కడ అహర్నిశలు శ్రమిస్తూ మద్దుల పల్లిలో వికసించిన రాజకీయ తామర పుష్పం. అవినీతి నిర్మూ లించడమే తన ధ్యేయం అంటున్నాడు. శక్తి మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటానని వారి సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థి దశ నుండే పోరాటం పటిమను అలవర్చుకున్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక వైద్య శిబిరాలు ఏర్పాటు కరోనా సమయంలో చత్తీష్‌ఘడ్, మహారాష్ట్ర, ఒరిస్సాకు కూలీలకు సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు చేశారు.

# నియోజకవర్గానికి " నిధులు ధార "

## రూ. 100 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాధనలు
## ఇప్పటికే రూ. 50 కోట్లు విడుదల, జరుగుతున్న పనులు
## నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు తిరగని గ్రామం లేదు. కలవని మనిషి లేడు. నియోజకవార్గన్ని శక్తి వంచన లేకుండా చుట్టి ముట్టి నాడు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వినడంతో పాటు కళ్లారా చూసిన సంఘటనలు నేడు ప్రజల ఆశీర్వాదాలతో ఎమ్మెల్యేగా గెలిచిన డా. మట్టా రాఘమయి దయానంద్ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించారు. ఎమ్మెల్యేగా గెలిచిన మూడు నెలల వ్యవధిలోనే నాడు గ్రామాల్లో జరగని అభివృద్ధిని ప్రత్యేకంగా గుర్తు పెట్టుకొని సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా ఆయా పనులకు కావాల్సిన నిధులు అంచనా వేయించి పనుల కోసం రూ. 100 కోట్ల ప్రతిపాదనలు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఇప్పటికే ఎమ్మెల్యే కృషి ఫలితంగా ప్రభుత్వం నుండి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రకాల అభివృద్ధి పనులకు రూ. 50 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఇట్టి నిధులతో వారం రోజుల నుండి నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మండలాల్లోని పలు గ్రామాల్లో పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ పనులు నియోజకవర్గ వ్యాప్తంగా దాదారు రూ. 30 కోట్లరూపాయల మేర పనులు జరుగుతున్నాయి. ఈ పనులు అన్ని వేసవి కాలంలోగానే పూర్తి చేయించేందుకు ఎమ్మెల్యే డా. రాఘమయి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రానున్న వేసవికాలంలో నియోజకవర్గంలో ఏ గ్రామంలో కూడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు గాను సబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు రూ. 6 కోట్లు నిధులు విడదల చేయించారు. ఇట్టి నిధులతో గ్రామాల్లో అవసరం ఉన్న చోట కొత్తగా చేతి పంపులు వేయడం, ఉన్న పంపులు పని చేయకపోతే వాటిని రిపేర్లు చేయడం, గ్రామాల్లో తాగునీటి పైప్‌లైన్లు తదితర పనులను యుద్ధ ప్రాతిపధికన చేయాలని ఎమ్మెల్యే త్రాగునీటి శాఖ అధికారులను ఆదేశించారు.

**ఐటిడిఏ ద్వారా రూ. 52 కోట్లు :**

నియోజకవర్గంలోని మారు మూల గిరిజన గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఐటిడిఏ ద్వారా రూ. 52 కోట్ల పనులకు ప్రతిపాదనలు పంపారు. ఇట్టి నిధులతో గిరిజనుల వ్యవసాయానికి విద్యుత్ మోటార్లు మరియు వ్యవసాయ పొలాలకు విద్యుత్ లైన్లు, గ్రామాల్లో కావాల్సిన సీసీ రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి బోర్లు, తదితర పనులకు ఈ నిధులు వెచ్చించనున్నారు. అలాగే తారు రోడ్ల నిర్మాణాలకు ప్రతి మండలానికి రూ. 2 కోట్లు చొప్పున నియోజకవార్గనికి రూ. 12 కోట్లు అవసరమవుతాయని, గ్రామీణ రహదారుల నిర్మాణాల కింద (సిఆర్‌ఆర్) పెనుబల్లి మండలానికి రూ. 8 కోట్లు అవసరం అని, రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్కకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు, స్తంభాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా కొత్తగా విద్యుత్‌లైన్లు వేయడానికి సింగరేణి నుండి రూ. 4 కోట్లు విడుదల చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలాగే ఉపాధి హామీ పథకం కింద వివిధ పనుల కోసం రూ. 4 కోట్లుఅ అసవరం ఉంటుందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు త్వరగా విడుదల చేయాలని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ కలెక్టర్‌ను కోరడం జరిగింది. వైద్య వృత్తిలో అతి తక్కువ మందికే సేవ చేయడమవుతుందని, అదే రాజకీయ రంగమైతే ఎక్కువ మందికి సేవలు చేయడం ఉంటుందని, ఏ విధమైన రాజకీయ అనుభవం లేకుండా ఎమ్మెల్యే గా గెలిచిన మూడు నెలల వ్యవధిలోనే నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన పనులపై దృష్టి సారించి తొలి విడతలోనే నియోజకవర్గానికి రూ. 50 కోట్లు జిల్లాలోని ముగ్గురు మంత్రులైన

డిప్యూటి ఉప ముఖ్యమంత్రి, మరియు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనవాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్ గిడ్డంగులశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో నిధులు విడుదల చేయించిన ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ప్రజలచే శభాష్ అనిపించుకుంటున్నారు.

# అన్ని దానాలకెల్లా రక్తదానం మిన్న : ఎమ్మెల్యే

**సత్తుపల్లి, మార్చి10, ప్రభాతవార్త:** అన్ని దనాలకన్నా రక్తదానం మిన్న అని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి జ్యోతి నిలయం స్కూల్లో మౌంట్ కార్మెల్ చర్చి మరియు సత్తుపల్లి విచారణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం మరియు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ జ్యోతి నిలయం స్కూల్ చర్చి సంఘాల ఫాదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి ప్రజల నుండి భారీ స్పందన లభించిందని, మనమిచ్చే రక్తం కొన్ని ప్రాణాలకు



జీవం పోస్తుందని, ఇలాంటి కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషించదగిన విషయమని ఆమె అన్నారు. ప్రస్తుత సమాజంలో అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి ఎంతో మంది పేదవారికి సైతం ఈ రక్తదాన శిబిరాల ద్వారా రక్తం అందించి వారి ప్రాణాలకుజీవం పోసినవారిమవుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి గుర్తు చేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని తలపెట్టిన ఫాదర్స్ విన్సెంట్, కొత్తగూడెం ఫాదర్స్ అమృత రాజులను ఎమ్మెల్యే డా. రాఘమయి అభినందించారు. ఈ కార్యక్రమానికి 63 మంది ముందుకు వచ్చి రక్తదాన్ని ఇవ్వగా, 512 మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరానికి పలు విభాగాల వైద్యులు డా. వి. శివ కృష్ణ, డి. శశాంక, డా. జి. రమ్య, డా. తులసి,డా. కె. రమేష్, డా చావా సత్యప్రసాద్ తదితరులు హాజరై ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం శిబిరాలకు వచ్చిన వైద్యులకు కె. నరేష్ అండ్ టీమ్ ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.

## అంతర్‌రాష్ట్ర కరాటే పోటీల్లో కల్లూరు విద్యార్థుల ప్రతిభ

**కల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన కరాటే పోటీల్లో కల్లూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు యమునా, కనక మహాలక్ష్మి, నిస్సి, ఆశ్రిన్, దివ్య, రామ గాయత్రి ప్రణవి, రష్మితలు 10 బంగారు మెడల్స్, ప్రశంసా పత్రాలను పొందారు. ప్రధానోపాధ్యాయులు పొదిల పద్మ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సహకారంతో విద్యార్థినిలు



బంగారు పతకాలను సాధించడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయకుమారి, శిక్షకులు వారిని అభినందించారు.




## సిఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసిని అందజేసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, మార్చి10, ప్రభాతవార్త:** మారుమూల గ్రామాల్లో నివశిస్తున్నటువంటి మధ్యతరగతి, నిరుపేద వర్గాలకు చెందిన ప్రజలకు వివిధ రకాల వ్యాధులు సోకి కార్పొరేట్ వైద్య శాలలో వైద్యం చేయించుకున్న వారికి మానవతాదృక్పదంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. దీనిలో భాగంగా సత్తుపల్లి మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన జల్లి మీనాక్షి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఈమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 2 లక్షల విలువైన ఎల్‌ఓసిని కటుంబ సభ్యులకు క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, సొసైటీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, బత్తుల భరత్, ఎండి. కమల్ పాషా, కిష్టాపురం గ్రామానికి చెందని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయంలో పూజలు చేసిన ఉప ముఖ్యమంత్రి సతీమణి



**సత్తుపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:** సత్తుపల్లి మండలం, బుగ్గపాడు గ్రామంలో నూతనంగా నిర్మించి ఇటీవలే ప్రారంభించిన శివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మల్లు నందిని, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లు ఆదివారం శివాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి దేవాలయ కమిటీ బాధ్యులు, కాకర్లపల్లి సొసైటీ అధ్యక్షులు, తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, గ్రామ ప్రముఖులు, బొడ్డు శివ, కమిటీ బాధ్యులు సాధరంగా స్వాగతం పలికారు. అనంతరం వారు దేవాయలంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని నందినిని, ఎమ్మెల్యే రాఘమయిని శాలువాలతో సత్కరించి ఆలయ కమిటీ మెమోంటోలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రముఖులు బుక్కా కృష్ణావేణి, ఐఎన్‌టియుసి సెంట్రల్ కమిటీ మెంబర్ రావి నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యపై రోడ్డెక్కటంతో పరిష్కరించిన అధికారులు

**సత్తుపల్లి(పెనుబల్లి,) మార్చి 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని లింగగూడెంలోని గిరిజనులకు మూడు రోజులుగా త్రాగు నీరు అందటం లేదని శనివారం గిరిజనులు రోడ్డెక్కటంతో ఆదివారం సంబంధిత శాఖ అధికారులు సమస్యను పరిష్కరించి గిరిజనులకు నీరందించారు. సమస్య చిన్నదే అయినా పరిష్కరించడంతో అలసత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సమస్య పరిష్కారం కావడం పట్ల గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.

# మొక్కుబడిగా సాగుతున్న భక్తరామదాసు ఆడిటోరియం పనులు

**-జిల్లా కలక్టర్ ఆధేశాలు భేఖాతర్**

**-ఆరేళ్ళుగా కొనసాగుతున్న నిర్మాణ పనులు**

*నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*



భద్రా చలం దేవాలయం నిర్మాత, ప్రముఖ వాగ్గేయకారుడు, పరమ భక్తాగ్రేసరుడు అయిన భక్తరామదాసు జన్మస్థంలోని భక్తరామదాసు ధ్యాన మందిరం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భక్తరామదాసు ఆడిటోరియం పనులు ఆరేళ్ళుగా నత్తనడక సాగుతున్నాయి. ఇందుకు ఆర్అండ్బి అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమ ంటూ ప్రజలు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. గత ఏడాది ఫిబ్రవరి 12వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరిగే భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు నూతన భక్తరామదాసు ఆడిటోరియంలో జరిపేందకు గాను నిర్మాణం పనులు పూర్తి చేయాలని జిల్లా కలక్టర్వి.పి.గౌతమ్ స్వయంగా ఆధేశించినప్పటికి ఆఆధేశాలను అధికారులు, కాంట్రాక్టర్ భేఖాతర్ చేసారు. దీంతో భక్తరామదాసు జయంతి ఉత్సవాలను సదాసీదాగా భక్తరామదాసు ధ్యాన మందిరం ఆవరణలోనే మెక్కుబడిగా సాగించారు. గత ఆరేళ్ళ క్రితం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రిగా విధులు నిర్వహించిన తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో భక్తరామదాసు జన్మస్థలంలోని భక్తరామదాసు ధ్యాన మందిరం అభివృద్ధి కోసం రూ.3.50కోట్లు నిధులు మంజూర్ చేసారు. ఈ నిధుల అభివృద్ధి పనులలో భాగంగానే భక్తరామదాసు ఆడిటోరియంకు అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపన చేసారు. అయినా, అభివృద్ధి పనులలో వేగం ఏమాత్రం లేదు. ఇప్పటికే ముగ్గురు కాంట్రాక్టర్లు మారినట్లు సమాచారం. గత ఏడాది ఫిబ్రవరి 12వ తేదీ ను ంచి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు భక్తరామదాసు జయంతి ఉత్సవాలను నూతనంగా నిర్మిస్తున్న ఆడిటోరియంలో జరపాలని ఆశించిన జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్, స్థానికుల ఆశలు కల్లలుగానే మిగిలిపోయాయి. భక్తరామదాసు జయంతి ఉత్సవాలు పూర్తి అయి నెల రోజులు అవుతున్నప్పటికి భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అన్నట్లుగానే ఉన్నాయి తప్ప ఏమార్పు కన్పించడం లేదు. ఇప్పటికైనా జిల్లా కలక్టర్ ఆధేశాలతో భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణ పనులు పూర్తి అయ్యేవిధంగా సంభందిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




# నెలనెలా వైద్య శిబిరం విజయవంతం

*నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు ఉచితంగా నిర్వహించిన 15వ నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 206 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో రోగులకు ప్రముఖ వైద్యులు డాక్టర్ కంఠమనేని రాజశేఖర్ (డిసిహెచ్,డిఎన్బి పిల్లల వైద్యులు), డాక్టర్ యాలమూడి కావ్యచంద్ (ఎండి జనరల్, థెరాయిడ్ ప్రత్యేక వైద్య నిపుణులు), డాక్టర్ హస్నాద్బాద్ (ఎంబిబిఎస్) రోగులకు వైద్య సేవలను అందచేసారు. బిపి, షుగర్, ఇతర సాధారణ జబ్బులకు వైద్య సేవలను అందచేసారు. ఖమ్మం శరత్ మాక్సి జన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు చేసారు. ఈ సందర్భంగా అమెరికన్ బయోకెమికల్



(ఏబిసి) రీజనల్ మేనేజర్ నార్నే వెంకటప్రసాదు రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎన్జిఆర్ సేవా కమిటి కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఉద్యమాలకే పరిమితం కాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి విశేషంగా స్పందన లభించిందని ఆయన చెప్పారు. వైద్య శిభిరంను విజయవంతం చేసిన వైద్యులు, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిభిరంలో గామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీషా, కర్రి రఘుకుమార్, స్థానిక ప్రభుత్వ హస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్కుమార్, వసుంధర నర్సింగ్ విద్యార్థినులు రోగులకు ఇతరత్రా సేవలతో పాటు మందుల పంపిణీ, రక్త పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, సేవా కమిటి బాధ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకటేశ్వర్లు, వల్లంచెట్ల భాస్కరరావు, మంకెనపల్లి నర్సింహారావు, విశ్రాంత ఉద్యోగి యాలమూడి రవీంద్ర, ఏలూరి కోదండరామారావు, దండా సైదారావు, అబ్దుల్నబీ, జమలాపాషా, ఎస్కే.అబ్దుల్రహీం, బొడ్డు బాబూరావు, సామాల మల్లిఖార్జున్రావు, కందరబోయిన నాగేశ్వరరావు, ధీరావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఐక్యత కోసం కృషి



## చేసిన సావిత్రిపూలేబాయి

*నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

అణగారిన వర్గాల ఐక్యత కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయిపూలే అని బిజేపి జిల్లా నాయకుడు తాంద్ర వినోద్రావు వెల్లడించారు. నిరుపేద విద్యార్దులకు విద్యాభోదన చేసిన ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని ఆయన కొనియాడారు. ఆదివారం నేలకొండపల్లి లోని బిజేపి మండల కార్యాలయం నందు సావిత్రిబాయిపూలే వర్దంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, కిసాన్మోర్చా జిల్లా అధ్యక్షుడు చావ కిరణ్, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజేపి జిల్లా, మండల నాయకులు కోటి హనుమంతరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, మీగడ గోపి, కందరబోయిన వెంకటరమణ, పిట్టల సూరిబాబు, బాజ రామకృష్ణ, ఇస్లావత్ నాగేశ్వరరావు, చల్లా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదీవెన సభను జయప్రదం చేయండి

*దమ్మపేట,ఏజెన్సీ,మార్చి.10,*

భద్రద్రి కోత్తగూడెం జిల్లా మణుగురు ప్రభుత్వ ఐటిఐ కళాశల మైదానంలో సోమవారం సాయత్రం 4 గంటలకు జరిగే ప్రజాదీవెన సభను జయప్రధం చేయలని దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోలుత భద్రచలం రాముల వారిని దర్శించుకుని,అక్కడి వ్యవసాయ మార్కెట్ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభిస్తారన్నారు.తరువాత మణుగురు సభలో పాల్గోని ప్రసంగిస్తారని తెలిపారు.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారి మణుగురు ప్రజాదీవెన సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తూన్నారని ఈ కార్యక్రమనికి కాంగ్రెస్ అభిమానులు,కార్యకర్తలు,అదిక సంఖ్యలో పాల్గోని సభను విజయవంతం చేయలని దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు కోరారు.

## 19నుండి పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు

*కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఈ నెల 19 నుండి 22వ,తేదీ వరకు పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కొండాయిగూడెం, కొమ్మినేపల్లి, పండితాపురం భక్త మండలి ఆదివారం తెలిపారు.మహోత్సవ వేడుకల్లో భాగంగా 19న తోరణాలంకరణ, పెండ్లి కుమారుని చేయుట, ధ్వజారోహణ, 20న మహన్యాస పూర్వక ఏకదశ రుద్రాభిషేకం, స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 21న స్వామి వారి ఊరేగింపు, 22న మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



*కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బాసిత్నగర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ,తరగతి చదువుతున్న 16మంది విద్యార్థులకు బాసిత్ నగర్ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా పరీక్ష సామాగ్రి దాత బాదావత్ రాందాస్ మాట్లాడుతూ.....దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్ణయించబడుతుందని తరగతి గదిలో విద్యార్థిని, విద్యార్థులను ప్రయోజకులను చేయుటలో ఉపాధ్యాయుని పాత్ర అమూల్యమైనదని అన్నారు.విద్యనర్జించే క్రమంలో విద్యార్థి విద్యను ఇష్టపడి చదవాలి కానీ కష్టపడి కాదని అన్నారు.ప్రపంచంలోని ప్రతి మనిషికి తాను అనుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన ఉంటుందని కానీ వారిలో కొంత మంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యం వైపు నిష్టగా పయనించి చివరకు విజయం సాధిస్తారని తెలిపారు.లక్ష్యసాధన అనేది అంత సులువైనదేమీ కాదని ఎన్నో అవరోధాలను అధిగమించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైన లొంగిపోకూడదని కుంగిపోకూడదని ఆత్మవిశ్వాసంతో అవరోధాలపై ఆదిపత్యం సాధించగలిగితే విజయం తథ్యమని అన్నారు.అమూల్యమైన సమయాన్ని సద్వినియోగ పరుచుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర్య, అధ్యక్షులు గిరిధర్, ప్రధాన కార్యదర్శి బాదావత్ శ్రీను, గ్రామ పెద్దలు నునావత్ సూర్య, బానోత్ రాందాస్ నాయక్, సంఘ నాయకులు శ్రీను, బాలాజీ నరేందర్, పూ ర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగూడెం పెద్దమ్మ తల్లి గుడి వద్ద మంచినీటి బోరుకు మరమ్మత్తులు

*కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*





కామేపల్లి మండలం తాళ్ళగూడెం పెద్దమ్మ తల్లి గుడి వద్ద మంచినీటి హ్యాండ్ బోర్కు ఆదివారం మరమ్మత్తులు నిర్వహించారు.స్థానిక పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి భూక్యా వెంకటేష్ సారథ్యంలో రిపేరు పనులు నిర్వహించారు.దీంతో ఇక్కడ మంచినీటి సమస్య తొలగిపోయింది.ఈ కార్యక్రమంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని రంగాల్లో మధిర నియోజకవర్గం అభివృద్ధి

రూ.4,318.70 లక్షల వ్యయంతో 44.10 కి.మీ మేర రహదారుల నిర్మాణం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త



సోమవారం 11, మార్చి 2024 16 పేజీలు



# నేడు భద్రగిరికి.. సీఎం రేవంత్

- -పుణ్యక్షేత్రంలో 4 గంటల పర్యటన
- -రాముడిని దర్శించుకోనున్న సీఎం
- -ఇందిరమ్మ ఇండ్లు పథకంకు శ్రీకారం
- -సాగునీటి, టెంపుల్ అభివృద్ధిపై సమీక్ష
- -ఐదేండ్లలో 20లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడతాం
- -రాష్ట్రష మంత్రి పొంగులేటి వెల్లడి
- -సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన పొంగులేటి
- -భద్రాద్రి భవితవ్యంపైనే సర్వత్రా దృష్టి
- -పొంగులేటి పర్యటనలో పాల్గొన్న తెల్లం

ప్రభాతవార్త, భద్రాచలం : భద్రాచలం పుణ్యక్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర సీఎం నేడు నాలుగు గంటల పాటు పర్యటించనున్నారు. తొలుత శ్రీసీతారామచంద్రస్వామి వారిని సీఎం దర్శించుకుంటారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకంను లాంఛనంగా ప్రారంభిస్తారు. సాగునీటి, రామాలయం టెంపుల్ అభివృద్ధిపై సీఎం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. భద్రాద్రి పర్యటన అనంతరం సీఎం మణుగూరు బహిరంగ సభలో పాల్గొంటారు. ఇదిలా ఉండగా సీఎం పర్యటన నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూశాఖ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం భద్రాచలం చేరుకుని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ ఐదేండ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడతామని వెల్లడించారు. ఈ అద్భుతమైన పథకాన్ని భద్రాచలం పుణ్యక్షేత్రంలో రాష్ట్ర సీఎం చేతులమీదుగా ప్రారంభించుకోవడం అందరి అదృష్టమన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో భద్రాచలంలో హై అలెర్ట్ నెలకొంది. పోలీసు శాఖ భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది.



2లో..

## ప్రజా దీవెన సభకు.. ఏర్పాట్లు పూర్తి

**సభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10 : నేడు మణుగూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారు. మణుగూరులోని ప్రభుత్వ ఐటీఐ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ప్రజాదీవెన బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. అన్ని శాఖల సమన్వయంతో

2వ పేజీలో...





## బీజేపీ గూటికి చేరిన మాజీ ఎమ్మెల్యే జలగం

కొత్తగూడెం, మార్చి 10 - ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బడా నాయకులు, ముఖ్య నేతలు పార్టీలు మారడం ప్రస్తుతం కామన్‌గా మారింది. ఈ నేపద్యంలోనే తన రాజకీయ భవిష్యత్తు కోసం గత శాసనసభ ఎన్నికల్లో



2వ పేజీలో...

# సిఎం బ్రేక్‌పాస్ట్‌కు బ్రేక్...?



2లో..

అశ్వారావుపేట టౌన్ ,మార్చి 10 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేసేందుకు పాఠశాల విద్య అనేక విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. అందులో అత్యంత ముఖ్యంగా నిరుపేద విద్యార్థుల ఆర్థిక పరిస్తితితులను దృష్టిలో ఉంచుకొని డ్రాప్ అవుట్స్ సంఖ్యలను

- ఆరునెలల్లో అబాసుపాలైన పథకం
- చేతులేత్తేస్తున్న నిర్వాహకులు
- పథకం అమలుపై నీలినీడలు

## కడుపు నిండా తినండి - కంటి నిండా నిద్రపోండి

రాష్ట్ర వ్యవసాయ,సహకార మార్కెటింగ్, చేనేత,జౌళి శాఖల మంత్రి తుమ్మల 2లో...

